# కార్తీకమాస వేడుకలు ప్రారంభం





- శివకేశవులకు ప్రీతీకరమైన మాసం
- శివాలయాల్లో అభిషేకాలు

ప్రభాతవార్త సూర్యాపేట : కార్తీకమాసం అత్యంత పవిత్రమైన మాసం. మంగళవారం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కార్తీకమాస వేడుకలు ప్రారంభమైయ్యాయి. నెలరోజుల పాటు ఈ వేడుకలు అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు. హిందువులకు ఈనెల శివుడు, విష్ణువును పూజిస్తారు. వేకువజామున తలంటూ స్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించారు.

2లో

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 15, నవంబర్ 2023 | 16 పేజీలు







## కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు

# రాం..రాం

### దళిత బంధుకు జైభీమ్ : సీఎం కేసీఆర్

వివరాలు 2లో..



హాలియా, ప్రభాతవార్త, నవంబర్ 14 : కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ , రాష్ట్ర నాయకులు ధరణి రద్దు చేస్తామంటున్నారని, ధరణి తీసివేస్తే దళారి రాజ్యం వస్తుందని పొరపాటున కాంగ్రెస్ పార్టీ వస్తే రైతు బందుకు రామ్‌రామ్... దళిత బంధుకు జైభీమ్.... అవుతుందని సీఎం కేసీఆర్ విమర్శించారు. మంగళవారం సాగర్ నియోజకవర్గ పరిధి హాలియాలో ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొని మాట్లాడుతూ బీఆర్ఎస్ పుట్టింది తెలంగాణ ప్రజల బాగుకోసమేనన్నారు. 50 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏం చేసిందో చూశారని, ప్రజలను అదుకోవాలని ఏనాడు కాంగ్రెస్ పార్టీ ఆలోచించలేదని విమర్శలు గుప్పించారు. 24 గంటల కరెంటు ఇస్తే బీఆర్ఎస్ తరుపున ప్రచారం చేస్తానని నాడు అసెంబ్లీలో కాంగ్రెస్ సీనియర్ నేత జానారెడ్డి అన్నారు.

# వాట్సాప్ వార్!

- సోషల్ మీడియా 'కోడై' కూస్తోంది
- నిత్యం వాట్సప్ గ్రూపుల్లో వందల్లో సందేశాలు
- చదవలేక.. చూడలేక తిప్పలు..



బీబీనగర్, ప్రభాతవార్త : ఎన్నికల వేళ సాంకేతిక పరిజ్ఞానం మితిమీరిపోతోంది. ప్రధాన పార్టీలు వాట్సప్‌లో ప్రత్యేక గ్రూపులను ఏర్పాటు చేసి వాటి ద్వారా చేస్తున్న ప్రచారం అందరినీ ఇబ్బంది పెడుతుంది. పార్టీల నాయకుల వాట్సాప్ వార్ బేజారెత్తిస్తోంది. తెల్లవారు జాము నుంచే వాట్సప్ గ్రూపుల సందేశాల శబ్దాలు ప్రారంభమై ఓటర్లను మేల్కొల్పుతున్నాయి. అయితే ప్రచారాల్లో ఎక్కడైనా చిన్న పొరపాటు జరిగినా ప్రత్యర్థి పార్టీలు వాటిని తెగ వైరల్ చేస్తున్నాయి. ఫలానా ఊరిలో వందల మంది తమ పార్టీలో చేరారని.. డప్పు కొట్టుతున్నాయి.

2వ పేజీలో...

# స్థిరమైన ప్రభుత్వం, బలమైన నాయకునితోటే అభివృద్ధి

## చిట్యాల రోడ్డు షోలో మంత్రి కెటిఆర్



చిట్యాల, నవంబర్ 14, ప్రభాతవార్త: స్థిరమైన ప్రభుత్వం బలమైన నాయకుడుతోటి అభివృద్ధి సాధ్యమని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ అన్నారు. ఎలక్షన్ రాగానే గంద్రగోళ పడవద్దు అని ఆగమాగం కావద్దని అని ఆయన అన్నారు. మంగళవారం చిట్యాలో నిర్వహించిన రోడ్ షోకు హాజరై మాట్లాడుతూ ఎలక్షన్ల అనగానే సంక్రాంతికి గంగిరెద్దులోళ్ళు వచ్చినట్లు జనంలో లేని కాంగ్రెస్, బిజెపి పార్టీ వాళ్లు వచ్చి ఓట్లు అడుగుతు న్నారని విమర్శించారు. నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు తెలివైన వారని కరెంటు కావాలా, కాంగ్రెస్ కావాల అని ప్రశ్నించారు. తెలంగాణ రాకముందు కరెంటు పరిస్థితి ఇలా ఉండే ప్రస్తుతం ఎలా ఉంది అని అన్నారు.

16వ పేజీలో...

# కాంగ్రెస్ వస్తే రైతుబంధుకు రాం.. రాం

### దళిత బంధుకు జైభీమ్..: సీఎం కేసీఆర్

మేము చెప్పినట్లుగానే 24 గంటల కరెంటు ఇచ్చాం కానీ జానారెడ్డి మాట తప్పారని కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని తాను సీఎం అవుతానని జానారెడ్డి కలలు కంటున్నాడని కేసీఆర్ ఎద్దేవ చేశారు. రైతులకు అర్థికం కోసం తీసుకువచ్చిన రైతుబంధు స్కీం దుబారా అని కాంగ్రెస్ నేతలంటున్నారని అలాంటి కాంగ్రేస్లోని ఏం చెద్దామని ప్రశ్నించారు. రైతులకు 24 గంటల కరెంటు వద్దని, 3 గంటలు చాలనీ కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షులు చెబుతున్నారని విమర్శించారు. కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకె శివకుమార్ వారి రాష్ట్రంలో 5 గంటల కరెంటు ఇస్తున్నట్లు తెలిపారు. రైతులు బతకాలని వ్యవసాయం సిరికరణ చెందాలని, నీటి తీరువాను శాశ్వతంగా రద్దు చేశామని, రైతు బంధు రైతు భీమా, 24 గంటల కరెంటు అందిస్తున్నామని, అదే విధంగా పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. 3 కోట్ల మంది ప్రజలకు కంటి వెలుగు పరీక్షలు చేశామని, ఉప ఎన్నికల్లో భగత్‌ను గెలిపించడంతో డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేశామని, నెల్లికల్లు లిఫ్ట్‌ను కూడా నేనే ప్రారంభిస్తానన్నారు. 50 పడకల అస్పత్రి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏది రాయి... ఏది రత్నం... ప్రజలు అలోచన చేయాలని గ్రామాల్లో కార్యకర్తలు చర్చ పెట్టాలని, ఫించన్ 5వేలు, రైతు బంధు 16వేలు, సౌభాగ్య లక్ష్మి 3వేలు, సన్నబియ్యం అందిస్తామన్నారు. మేనిపేస్టో గురించి గ్రామాల్లో కార్యకర్తలు ప్రజల దగ్గరకు తీసుకురావాలన్నారు. బలహీన వర్గాల ముద్దుబిడ్డ మీ మధ్యనే ఉండే నోముల భగత్‌ను హృదయపూర్వకంగా గుండెలకు హద్దుకని మరోకసారి గెలిపిచండి కులం, మతం లేకుండా మీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాడు. భగత్ అడిగిన అభివృద్ధి పనులు తీర్చలేనివి కావని భగత్‌ను గెలిపిస్తే అన్ని పనులు పూర్తి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు కేశవరావు, మధుసూదనాచారి, ఎన్నికల ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ట్రైకార్ చైర్మన్ రాంచందర్‌నాయక్, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, నాయకులు కడారి అంజయ్యయాదవ్, యడవల్లి విజయేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, బొల్లేపల్లి శ్రీనివాస్‌రాజు, భగవాన్‌నాయక్, జవ్వాజి



వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, సూర్యాభాష్యనాయక్, బొల్లం జయమ్మ, అబ్బిడి కృష్ణారెడ్డి, బాబురావునాయక్, సుదాకర్, మండల అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, సత్యపాల్, నాగయ్య, చెన్నారెడ్డి, నరేందర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్దిని కొనసాగిస్తా, ఎమ్మెల్యే భగత్: ప్రజలు అవకాశం ఇవ్వడంతో కేసీఅర్ అశీస్సులతో నెల్లికల్లు లిఫ్ట్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సాగర్‌లో బీసీ గురుకుల డిగ్రీ కళాశాల ఏర్పాటు అయిందని, కుంకుడచెట్టుతండా డీ-8, డీ-9 కెనాల్ పూర్తి చేసినట్లు తెలిపారు. అదే విధంగా 200 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మరో 350 కోట్లు నియోజకవర్గ అభివృద్ధికి కేటాయించాలని, తిరుమలగిరి మండలానికి దబల్ రోడ్డు ఏర్పాటు చేయాలని, పులిచర్ల, కన్నెకల్‌ను నూతన మండలాలుగా ఏర్పాటు చేయాలని, ఇరిగేషన్ రంగంలో పలు మండలాల్లో చెక్ డ్యాంలను నిర్మించాలని, కంపసాగర్‌లో 285 ఎకరాల స్థలం ఉందని వ్యవసాయ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఈఅభివృద్దిని కొనసాగించడానికి ప్రజలు మరోసారి అవకాశం కల్పించి అశీర్వదించాలని కోరారు.

# కార్తీకమాస వేడుకలు ప్రారంభం

మొదటి పేజీ తరువాయి



అభిషేకాల్లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులైయ్యారు. కార్తీకమాసానికి సమానమైన మాసం ఏమి లేదు. సత్యయుగంతో సమానమైన యుగం లేదు. వేదములతో సమానమైన శాస్త్రం లేదు. గంగానది వంటి ఇతర నది ఏదిలేదు. కార్తీకమాసంలో భక్తులు ఉపవాస దీక్షలు ఆచరిస్తారు. సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తారు. దేవాలయాల్లో , తులసి దగ్గర దీపాలను వెలిగిస్తారు. దీపాదానాలు చేయనివారు ఆరిన దీపాలను వెలిగించడంతో దీపాదాన ఫలితాన్ని పొందుతారు. అయ్యప్పదీక్ష కూడా కార్తీకమాసంలోనే ప్రారంభమవుతుంది. చంద్రుడు పూర్ణుడై ఏ నక్షత్రాన ఉంటాడో ఆనక్షత్రం పేరు ఆ మాసానికి వస్తుంది. కృతిక నక్షత్రంలో చంద్రుడు పూర్ణుడై సంచరించడంతో ఈ మాసానికి కార్తీకమాసం అని పేరు వచ్చింది. అత్యంత పవిత్రమైనది. మహిమాన్వితమైంది. శివకేశవులకు ప్రీతీకరమైన మాసం. దేశ నలమూలల ఉన్న ఆలయాల్లో రుద్రాభిషేకాలు లక్షబిల్వార్చనలు, రుద్రపూజలు విశేషంగా నిర్వహిస్తారు. భక్తులకు సదాశివుడు ప్రసన్నుడై వారి అభిష్టాలను తీరుస్తాడు. అభిషేక ప్రియుడని శివుడిని పిలుస్తారు. అభిషేకాలు చేస్తే శివుడు ప్రీతీ చెందుతాడు. శివాభిషేకాలతో అన్ని దోషాలు తొలగి సకల శుభాలు కలుగుతాయి. శివార్చన చేసిన వారికి గ్రహాదోషాలు ఉండవు. ఏకకాలంలో పరమేశ్వరుడు రెండు రూపాలను ప్రదర్శిస్తూ ఎడమ భాగాన పార్వతీ, కుడి భాగాన పరమేశ్వర రూపంగా అర్ధనారీశ్వరుడిగా దర్శనమిస్తారు. ఈ క్రమంలో భక్తులు శివుడిని పూజించి అనుగ్రహంను పొందుతారు. అష్టోత్తరలింగార్చన, మహాలింగార్చన, సహస్రాలింగార్చనలు ఉత్తమమైనవి. ఈ అర్చనలు చేస్తే శుభ ఫలితాలు కలుగుతాయి. తులసీ దళాలతో శ్రీమహావిష్ణువుని పూజిస్తే ముక్తి కలుగుతుంది. వ్రతదీక్ష ఆచరిస్తారు. సత్యనారాయణసా ్వమి వ్రతం, విష్ణుస్రాహాసనామ పారాయణం, రుద్రాభిషేకాలు చేస్తే శివుడి అనుగ్రహాం పొందవచ్చు. పుణ్యనదుల్లో స్నానాలు ఆచరిస్తారు. కార్తీకమాసం ప్రారంభం రోజే ఆకాశ దీపోత్స వాలను ప్రారంభిస్తారు. ఆలయాల్లో, ఇండ్లలో దీపారాధన చేయడంతో ఇహపర సౌకర్యాలను కలగజేస్తుంది. దీపారాధనలకు ఈ మాసం ప్రాముఖ్యతనిస్తుంది. కార్తీక శుద్ధ ద్వాదశి, కార్తీక పౌర్ణమీ తదితర పండుగలను ఈ మాసంలోనే నిర్వహిస్తారు. కార్తీకమాస మహాత్యాన్ని మొదటగా వశిష్టమహార్షి జనకమహారాజుకు వివరించగా శౌనకాది మునులకు సుతుడు మరింత వివరంగా చెప్పారు. కార్తీకమాసంలో శ్రీమహావిష్ణువు చెరువులలో, దిగుడుబావుల్లో, పిల్లకాలువల్లో నివసిస్తారు. ఈ నేపథ్యంలో సూర్యోదయానికి ముందే చెరువుల్లో, కాలువల్లో, నదుల్లో స్నానాలను ఆచరించి మహావిష్ణువు కృపకు పాత్రులౌవుతారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వివిధ ఆలయాల్లో కార్తీకమాస వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. భక్తులు అభిషేకాల్లో పాల్గొన్నారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. అయ్యప్పసా ్వములు ఆలయాల్లో చేపట్టిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయాల్లో ఆకాశ దీపోత్స వాన్ని నిర్వహించగా భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులైయ్యారు.

# ప్రధాన సీనియర్ సివిల్ జడ్జీ బదిలీ




**భువనగిరి ప్రభాతవార్త:**

భువనగిరి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కే.మురళి మోహన్ అదనపు జిల్లా న్యాయమూర్తిగా పదోన్నతిపై సిద్దిపేటకు బదిలీ అయిన సందర్భంగా సన్మాన కార్యక్రమాన్ని భువనగిరి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య మాట్లాడుతూ.. కె.మురళీ మోహన్ భువనగిరిలో ప్రధాన సీనియర్ సివిల్ జడ్జిగా కొద్ది కాలం ఆయనను త్వరితగిన కేసులు పరిష్కరించుటలో, బార్, బెంచ్ అనుసంధానిస్తూ న్యాయమూర్తిగా వారి సేవలు అనిర్వచనీయమని, న్యాయ సేవ సంస్థ ద్వారా న్యాయ సేవలు ప్రజలందరికీ అందజేయడంలో విశేష కృషి చేశారని, తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.మారుతి దేవి మాట్లాడుతూ.. జిల్లాలోని న్యాయమూర్తులు కేసులు పరిష్కరించుటలో విశేష కృషి చేస్తున్నారని, లోక్ అదాలత్‌లో కూడా అధిక కేసులు పరిష్కారానికి న్యాయవాదులు కూడా ఎంతో సహకారం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు సీనియర్ సివిల్ జడ్జి, ఇంచార్జి ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి కే.దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్‌రావు, అదనపు కలెక్టర్ జిల్లా న్యాయమూర్తి, జి.కవిత, బార్ అసోసియేషన్ ముఖ్య కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# స్మార్ట్ కిడ్జ్‌లో బాలల సంబురం

**-ఆకట్టుకున్న స్మార్ట్ కిడ్జ్ చిన్నారుల వేషధారణలు, నృత్యాలు**

**-ఓటు హక్కుపై అవగాహన పెంచిన ప్రత్యేక ప్రదర్శన**

**ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త**

స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్స వ వేడుకలు సంబురగా నిర్వహిం చా రు. తొలుత చాచా నెహ్రు చిత్ర పటానికి కరస్పాండెంట్ చింత నిప్పు కృష్ణ చైతన్య పూలమాల వేసి నివాళులర్పించారు. అనం తరం పాఠశాల చిన్నారులు వివిధ రకాల వేషదారణలతో ఫాన్సీ డ్రెస్ పోటీలో పాల్గొన్నారు. చంద్రయాన్ 3, చాచా నెహ్రు, అంబేద్కర్, వివేకానంద, ఇస్రో సైంటిస్ట్, డాక్టర్, అల్లూరి సీతారా మరాజు, శివాజీ, ఆర్మీ, పోలీస్,యమధర్మరాజు, వ్యోమగామి, విక్రమ్ ల్యాండర్, కలెక్టర్, శ్రీకృష్ణుడు, రైతే రాజు, ఎల క్ట్రానిక్ ఓటింగ్ మిషన్, భార్యతో వాదించిన భర్త తదితర వేషదారాణలో చిన్నారులు అందరినీ అబ్బురపరిచారు. ఓటు విలువను తెలియజేస్తూ ఓటు ప్రజాస్వామ్యానికి ఆక్సి జన్ లాంటిదని వివరించారు.

జానపద, గిరిజన, పాశ్చాత్య నృత్యాలతో చిన్నారులు అందరినీ హుషారెత్తించారు. వ్యాసరచన, నృత్యాలు, ప్యాన్సీ డ్రెస్ పోటీలలో విజేతలకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లా డుతూ బాలల కోసం ప్రత్యేకంగా నవంబర్ 14న చాచా నెహ్రు జయం తిని బాలల దినోత్స వంగా జరుపుకుంటున్నామని తెలిపారు. బాలల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి చిన్నారులకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రోత్స హిస్తున్నామని, పాఠశాల తల్లిదండ్రులు తమకు సంపూర్ణ సహకారాన్ని అందించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన పెంచిన ప్రత్యేక ప్రదర్శన

బాలల దినోత్సవ వేడుకల్లో పాఠశాల చిన్నారులు ఓటు హక్కు విని యోగించుకోవలసిన ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రత్యేక ప్రదర్శన ఏర్పా టు చేశారు. ఈ నెల 30న జరగుతున్న శాసనసభ ఎన్నికల్లో ప్రతి ఒక్క రూ ఓటు వేయాలని తెలుపుతూ ఈ ప్రదర్శన ద్వారా సందేశమి చ్చారు. ఓటు అనేది ప్రజాస్వామ్యానికి ఆక్సి జన్ లాంటిదని, ఈవీఎంల ద్వారా ప్ర తి ఒక్కరూ నవంబర్ 30న ఓటును సద్వినియోగం చేసుకో వాలని చిన్నారులు తమ ప్రదర్శన ద్వారా ఓటర్లకు అవగాహన కల్పించారు.

# వాట్సాప్ వార్!

మొదటి పేజీ తరువాయి

వాటిలో నిజమెంత.. కల్పితమెంత అనేది ఓటర్లకు అంతు చిక్కడం లేదు. ఒక రోజు ఒక పార్టీలో చేరే నాయకుడు, మరుసటి రోజు మరో పార్టీలో చేరితే.. వారిపై వచ్చే కామెంట్స్‌ను చదవలేకపోతున్నారు. ఎగ్జిట్ కాలేక.. చదవలేక ప్రధాన పార్టీ వాట్సప్ గ్రూపుల్లో ఉన్న సభ్యులు పోస్టులను చూడలేక, చదవలేక సతమతమౌతున్నారు. పొరపాటున గ్రూపు నుంచి ఎగ్జిట్ అయితే పార్టీ మనిషి కాదనే తప్పుడు సమాచారం వెళ్తుందనే భావనతో గమ్మున ఉంటున్నారు. ఒక సమాఏవశానికి సంబంధించి వందల ఫోటోలు, వీడియోలు గ్రూపుల్లో వస్తుండటంతో మొబైల్ డాటా కూడా త్వరగా అయిపోతుందని ఓటర్లు వాపోతున్నారు. అర్ధరాత్రి దాటే వరకు సెల్ఫోన్లో గ్రూపుల సందేశాల శబ్దాలు ఆగడం లేదంటే.. సామాజిక మాధ్యమాల్లో ప్రచారం ఎంతగా కోడై కూస్తోందో అర్థం చేసుకోవచు ్చ. ఇదిలా ఉంటే తమ గ్రూపుల్లో ఎక్కువ మంది ఉన్నారని చెప్పుకోవడానికి కొందరు తమ వద్ద ఉన్న అన్ని నంబర్లను వాట్సప్ గ్రూపుల్లో కలుపుతున్నారు. దీని వల్ల అవసరం ఉన్నా.. లేకపోయినా గ్రూపుల్లో సందేశాలు వస్తున్నాయి. ఫోన్లో వాట్సప్ ఓపన్ చేయాలంటేనే జంకే పరిస్థితి ఓటర్లకు ఎదురైతుంది. ఒకప్పుడు కోడి కూతతో నిద్రలేచే వారు. సెలో ్ఫన్లు వచ్చాక వాటి అలారంతో నిద్ర లేస్తున్నారు. ఇప్పుడు ఎన్నికల పుణ్యమా అని వాట్సప్ సందేశాల శబ్దాలతో నిద్ర లేవడం ఓటర్లను నిద్ర లేమికి గురి చేస్తోందనే టాక్ వినిపిస్తుంది.

# కథలే జీవితాన్ని తీర్చిదిద్దుతాయి : ప్రధానోపాద్యాయులు ఎడ్ల భిక్షం

*చండూరు,14నవంబర్,ప్రభాతవార్త:*

కథలు విద్యార్థులలో విలువలను పెంపొందించడమే కాకుండా వారి జీవితాలను తీర్చిదిద్దుతాయని ప్రధానోపాద్యాయులు ఎడ్ల భిక్షం అన్నారు. మంగళవారం చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాల సాహితి వేత్త ఆంగ్ల ఉపాధ్యాయుడు బుచ్చిరెడ్డి రాసిన బంతిపూలు,బాలల కథలను పిల్లలచే ఆవిష్కరింపజేసి మాట్లాడారు.చిన్నతనంనుండే ఇటువంటి కథలను చదవడంవల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవడుతుందని అన్నారు. రజయిత బుచ్చిరెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో మంచి ప్రవర్తన కలిగిన పౌరులుగా ఎదిగేందుకు కథలు ఎంతగానో దోహద పడతాయని,ప్రతి రోజు గ్రంథాలయ పీరియడ్‌లో విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని కోరారు.విద్యార్థులు మాట్లాడుతూ మాచేతులమీదుగా ఆవిష్కరించడం జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేమని అన్నారు. పుస్తకంలోని కథలను తెలుగు ఉపాద్యాయులు జి.అలివేలు సమీక్షిస్తూ బుచ్చిరెడ్డి సార్ రాసిన బంతిపూలు కథలు చాలా బాగున్నాయని, ప్రతి కథకు ఆకర్షనీయమైన బొమ్మలు



ఉన్నాయని పేర్కొన్నారు.బడిలో బలగం, అమ్మకోసం, నక్కమోసం , మొత్తం 21 కథలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మమత , వాసంతి, సైదులు, వెంకటేశ్వర్లు, నరసింహారెడ్డి, , నరసింహారావు, నాగశ్రీ,విజయలక్ష్మి,భార్గవి, సోఫియా, సరిత, శైలజ, రేణుక, డాన్స్ మాస్టర్ స్వామి ,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతి

## ...ఘనంగా బాలల దినోత్సవం

*దేవరకొండ,14నవంబర్,ప్రభాతవార్త:*

దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌విటి , ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భాస్కర్ , కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ నవీన్ , స్పోర్ట్స్ అసోసియేషన్ సిబ్బందితో కలిసి జవహర్‌లాల్ నెహ్రూ 134వ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధ్యక్షుడు ఎన్‌విటి మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల నెహ్రూ 1889 నవంబర్ 14న అలహాబాద్‌లో జన్మించారని , అతను గులాబీలను, చిన్నారులను చాలా ఇష్టపడేవారని అన్నారు. స్వాతం



త్ర్యం కోసం ఎంతో పోరాడారని, అలాంటి మహనీయులను మరువరాదని, వారి జయంతి, వర్ధంతిలను తప్పనిసరిగా నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్‌గౌడ్, కోశాధికారి కృష్ణ కిషోర్ కృష్ణవేణి టాలెంట్‌స్కూల్ డైరెక్టర్ రాజకుమార్‌రెడ్డి శేఖర్, రాజ్‌కుమార్, వెంకట్,గ్రీన్ క్రాస్ శేఖర్, డ్యాన్స్ మాస్టర్ జగన్,రగ్బీజిల్లా సెక్రటరీ పృధ్వి, రమేష్,పిఈటి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ సిబ్బంది వెంకటరాములు, మహేందర్, పిఈటి రజిత, లీలావతి, రమేష్,సందీప్, పాఠశాల విద్యార్థులు, క్రీడాకారులు , కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సదరు ఉత్సవాలు

*బీబీనగర్, నవంబర్ 14 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలో యాదవ యువకుల ఆధ్వర్యంలో సోమవారం రాత్రి సదరు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, ఆర్యవైశ్య సంఘం జిల్లా మహాసభ అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, సేవాదళ్ అధ్యక్షులు ఎండి.మోహిన్, కాసుల రఘునందన్‌గౌడ్, ఎలుగల నరేందర్, నరసింహారెడ్డిలు హాజరయ్యారు.

# దైవచింతనలో మానసికప్రశాంతత

## -సతీష్ గురు మూర్తి

*చింతపల్లి ప్రభాతవార్త:*



దైవ చింతనలో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఇండియన్ రెవెన్యూ సర్వీస్ ఆఫీసర్, దేవరకొండ, మునుగోడు నియోజకవర్గాల ఎన్నికల వ్యయ అధికారి సతీష్ గురుమూర్తి అన్నారు. మంగళవారం చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి, దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆయనను ఘనంగా శాలువాతో సన్మానించి, సాయి చిత్రపటాన్ని అందజేశారు. వారి వెంట డిటీ అర్షద్, ఆర్ఐ యాదయ్య, ఆలయ సిబ్బంది ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*చిట్యాల రూరల్,నవంబర్ 14, ప్రభాతవార్త:*



జాతీయ రహదారిపై ఆగి ఉన్న ట్యాంకర్‌ను ద్విచక్ర వాహనం ఢీకొట్టిన ఘటన ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చిట్యాల మండలం వెలిమినేడు శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు (ఎస్) మండలం, తుమ్మలపెన్‌పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలోని కిష్టసముద్రంకు చెందిన సల్లగుండ్ల సైదులు సోమవారం రాత్రి హైద్రాబాద్ నుంచి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వస్తున్నారు. ఈక్రమంలో చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామశివారుకు రాగానే జాతీయ రహదారిపై అజాగ్రత్తగా నిలిపి ఉంచిన పాల ట్యాంకర్‌ను వెనుక నుంచి వేగంగా ఢికొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనంపై ఉన్న సల్లగుండ్ల సైదులు (33)కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నల్లగొండ ప్రభుత్వానికి తరలించారు. మృతుడి భార్య నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవి తెలిపారు.

# బిసి గురుకులంలో ఉపాద్యాయ దినోత్సవం

*నాగార్జునసాగర్, నవంబర్14, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాలలో నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని ప్రిన్సిపల్ రజనీకాంత్ ఆయన చిత్ర టానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠశాల విద్యార్థులకు పాఠాలను బోధించారు. అనంతరం విద్యార్థులు సమావేశంలో పాల్గొని వారి బోధన అనుభవాలను సమావేశంలో అందరితో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏటిపి రమేష్, నరేష్, నాగరాజు, సురేష్, గాయత్రి, చంద్రకళ, సైదమ్మ, మంగ తదితరులు ఉన్నారు.



# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 14:*



రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయిన సంఘటన అనుముల మండలం పంగవానికుం వద్ద మంగళవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరా లప్రకారం పెద్ద వూర మండడలం పర్వేదుల, సుద్దభావితండా గ్రామానికి చెందిన చెందిన రమావత్ బాలు అనే యువకుడు హాలియాలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా అశీర్వాద సభకు హాజరై తిరుగ ప్రయాణంలో బైక్‌పై వెళ్తుండగా ప్రమాదానికి గురయ్యాడు. ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో బాలు అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మరొక యువకుడికి తీవ్ర గాయాలు కావడంతో దగ్గరలో ఉన్న అస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుతొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ. శోభన్‌బాబు తెలిపారు.

# ఘనంగా బాలల దినోత్సవం

*చండూరు,14నవంబర్,ప్రభాతవార్త:*




స్థానిక సన్‌షైన్ పాఠశాలలో చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్ర పటానికి పూలమాలవేసి నివా ళులర్పించారు ఈ సందర్భంగా కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ నెహ్రూ బాలలకోసం తన అమూల్యమైన సమయాన్ని కేటాయించే వారని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో తలి దండ్రులు వారి పిల్లలతో కొంత సమయాన్ని గడపాలని, విద్యార్థిని ,విద్యార్థులతో కలిసి ఆనందంగా ఉండాలన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమర యోధులు, భరతమాత, సైనిక వేషధారణలతో , సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్, లతీఫ్ పాషా, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధీజిలో ఘనంగా నెహ్రూ జయంతి

*చండూరు,14నవంబర్,ప్రభాతవార్త:*



బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం గాంధీజీ పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా జిల్లా అధ్యక్షుడు , గాంధీజి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల ఆధ్యాపకులు డైరెక్టర్ సరికొండ వెంకన్న, పాలకూరి కిరణ్, బోడ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాన్వాయ్ చెక్ చేసిన పోలీసులు

*మునుగోడు నవంబర్ 14 ప్రభాతవార్త*

ఎన్నికల నిర్వహణలో చెక్‌పోస్ట్ ల వద్ద నిర్వహించే తనిఖీలో మునుగోడు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కాన్వాయ్‌ని గూడపూ ర్ చెక్ పోస్టులో ఆపి పోలీసులు తనిఖీ చేశారు. మంగళవారం మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా వెళుతున్న రాజగోపాల్‌రెడ్డి కాన్వాయ్‌ని ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున వీడియో సర్వేలెన్స్ టీం అధికారులు తనిఖీని వీడియో రికార్డింగ్ చేశారు.



## విద్యుత్ సరఫరాలో అంతరాయం

*నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త*

మండలంలోని 33 కెవి నక్కలపల్లి, నెమ్మాని, అక్కెనపల్లి ఫీడర్‌లో చెట్లు కోమ్మలు తొలగించడం కొరకు నెమ్మాని, నక్కలపల్లి, అక్కెనపల్లి, అమ్మన బోలు సబ్‌స్టేషన్‌లకు సంబంధించిన గ్రామాలకు వద్యుత్ సరఫరాలో నేడు ఉదయం 7 గంటల నుండి 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఉంటుందని కావున ఆయా గ్రామాల వారు సహకరించాలని విద్యుత్ శాఖ మండల సహాయ ఇంజనీరు కే.చంద్రశుఖర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రీడాకారుల ఎంపిక

*నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త*



అంతర్ విశ్వవిద్యాలయ క్రీడా పోటీలకు ఎంపికలో భాగంగా హైద్రాబాదు వేదికగా ఎల్బీనగర్ స్టేడియంలో బాక్సింగ్, కులీ కుతుబ్ షా స్టేడియంలో జూడో మరియు కుస్తీ పోటీల్లో ఎంజియుకు ప్రాతినిధ్యం వహించనున్న క్రీడాకారుల ఎంపిక చేపట్టారు. కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల రవి ఎంపికలను ప్రారంభించారు.బాక్సింగ్ కు సంబంధించి మొత్తం 13 కేటగీరిల్లో 13 మంది పురుషులు, 12 మంది మహిళలను , రెస్లింగ్/కుస్తీలో మొత్తం 10 కేటగిరీల్లో 25 మంది క్రీడాకారిణులు, జూడోలో కేవలం పురుషులు మాత్రమే ఎంజియుకు ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ మూడు క్రీడాంశాలలో ఎంపికైన విద్యార్థులు తదుపరి సౌత్ వెస్ట్ జోన్ లోని ఆయా విశ్వవిద్యాలయాల వేదికగా జరిగే పోటీల్లో ఎంజియు ప్రాతినిధ్యం వహించనున్నారు.ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ డా॥ఉపేందర్ రెడ్డి, అధ్యాపకులు డా॥మురళి,డా॥శ్రీనివాస్ రెడ్డి ఇతర కళాశాలల పీడీలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రమాదాలకు కేరాఫ్‌గా పాల్వాయి నుండి నాంపల్లికి వెళ్ళే రోడ్డు

*గుర్రంపోడ్, నవంబర్ 14, ప్రభాతవార్త:*



ప్రతి రోజు నాంపల్లినుండి పాల్వాయికి పదుల సంఖ్యలో వాహనాలు ప్రతి రోజు ఈరోడ్డు మీద వస్తూపోతూ ఉంటాయి. రోడ్డుకు మూలమలుపులు ఎక్కువగా ఉండడం మరియు రోడ్డు ఇరువైపులా గానుగ చెట్లు పెద్దగా అయి రోడ్డు మొత్తం మూసుకుపోయింది. మరి విపరీతంగా శాఖాజపురం ఎక్స్ రోడ్డు నుండి పాల్వాయి గ్రామ వకు రోడ్డు చెట్టు కొమ్మలు మూసుకుపోవడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాన్ని గమనించకపోవడం వల్ల పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. గత కొన్ని రోజుల క్రితం కారు బైకు ఢీ కొట్టుకోవడం వల్ల వాహనదారులకు తీవ్ర గాయాలు అయ్యాయి. కాబట్టి ఈదారి గుండా వెళ్ళే పలు వాహనాల వాళ్ళు భయం భయంగా వెళ్ళవలసి వస్తుంది. ఇప్పటికైనా గ్రామపంచాయతీ పరిధి ఉన్న పొలిమెర వరకు ఆ గ్రామ సర్పంచ్ రోడ్డు వెంబడి మూసుకుపోయిన కొమ్మలను సిబ్బంది ద్వారా తొలగించాలని వాహనదారుడు వేడుకుంటున్నారు.

## కార్తీక మాసం ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త*

హరునికి అత్యంత ప్రీతి కరమైన కార్తీక మాసం ప్రారంభమయిన నేపథ్యంలో నార్కట్‌పల్లి హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ బెల్లి వెంకన్న గురుస్వామి మరియు అయ్యప్ప మాలాధరులు ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగుట్ట శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవా లయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పరమశివుని కృపతో అందరూ సుఖ సంతోషాలతో మెలగాలని ఆయన కోరుకున్నారు.



# ప్రారంభమయిన కార్తీక మాసోత్సవాలు

*నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త*

పరమపావనమైన కార్తీక మాసోత్సవాలు మండల కేంద్రంలోని బస్టాండ్ వెనుక గల శ్రీశ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో అత్యంత భక్తి శ్రద్దలతో ప్రారంభమయ్యాయి.మంగళవారం కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా ఆలయ అర్చకులు నిడిగొండ భగవాన్ శర్మ అర్చకత్వంలో ప్రారంభమయిన ఎత్సవాలలో భాగంగా తెల్లవారుఝామునే స్వామి వారికి పంచా మృతాభిషకములకు అత్యధిక సంఖ్యలో మహిళలు పాల్గొని నిర్వహించారు. అభిషేకములు, అలంకరణల ఆద్యంతం మహిళలు స్వామి వారి పరిపరి విధాలుగా ఒలుచుకుంటూ పారవశ్యంతో స్వామి వారిని స్తుతిస్తూ భజనలు, భక్తి పాటలు ఆలపించారు.ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.కార్తీక మాసంలో స్వామి వారిని ప్రాత: ప్రదోష కాలంలో కొలుచుకుని కార్తీక దీపారాధన చేసి కొలిచిన వారి కోరికలు తప్పక తీరుస్తారు అని ఆలయ ప్రధానార్చకులు అన్నారు.



భక్తులు అధిక సంఖ్యలో పూజాకార్యక్రమాలలో పాల్గొనాలని ఆయన కోరారు. ఆలయంలో ప్రతి సోమవారం పంచామృతాభిషేకములు నిర్వహిస్తామని కార్తీక మాసంలో ప్రతి రోజు అభిషేకములు నిర్వహిస్తామని ఆలయ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## కార్తీకమాపోత్సవాలలో భాగంగా ప్రతీరోజు అభిషేకములు

*నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త*




పరమేశ్వరుని అత్యతం ప్రీతికరమైన కార్తీక మాసోత్స వాలను అన్ని దేవాల యాలలో కూడా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మండల కేంద్రం లోని ఈ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి దేవా లయంలో కార్తీక శోభ ప్రారంభమయ్యింది. ఉత్సవాలలో భాగంగా దేవా లయాన్ని రంగురంగుల విద్యుత్ దపాలతో అందంగా అలం కరించారు. కార్తీక మసోత్స వాలలో భాగం గా మంగళ వారం సాయంత్రం ఆకాశదీపం కార్య క్రమాన్ని నిర్వ హించారు. ఈ నెల 14 ననుండి డిసెంబర్ 12 అమావాస్య వరకు దేవాలయంలో ప్రతిరోజు ప్రదోష సమయం అనగా సాయంమత్రం 6 ఉండి 7 గంటల వరకు కాశినాధుని భక్తులచే స్వయంగా స్వామి వారికి పంచా మృతాభిషేకములు నిర్వహించబడును కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు, నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## ఈనెల 20న జరిగే ఈపిఎస్ 95 పెన్షనర్ల సమావేశాన్ని విజయవంతం చేయండి


వర్కింగ్ ప్రసిడెంట్ నార్ల రామదాసు

*నాగార్జునసాగర్, నవంబర్ 14, ప్రభాతవార్త:చీ*

హైద్రాబాదులో నవంబర్ 20న జరిగే అఖిలభారత ఎంప్లాయిస్ పెన్షన్ పోరాట కమిటీ నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ కమిటి రాష్ట్ర అధ్యక్షులు నార్ల రామదాసు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పెన్షనరు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్క పెన్షనర్‌కు రూ. 7500లు డిఏను చెల్లించాలన్నారు. నేటి కాలంలో ప్రైవేట్ సంస్థలలో పనిచేసిన ఉద్యోగులు చాలి చాలని పెన్షన్‌లతో ఇబ్బందులు పడుతున్నారు. వీరందరి పక్షాన మా కమిటి పోరాడుతుందని అన్నారు. నాగార్జునసాగర్‌లో నిర్వహించిన పెన్షనర్ల సమావేశాన్ని విజయవంతం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సామా రామ్‌రెడ్డి, రమాకాంత్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## చిట్టి దంతాల సంరక్షణ...

*నార్కట్‌పల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త*




కామినేని దంతవైద్యశాలలో బాలల దినోత్సవం సందర్భంగా నవంబర్ 14 వ తేదీన డిపార్ట్‌మెంట్ ఆఫ్ పిడియాట్రిక్ మరియు ప్రివెంటివ్ డెంటిస్ట్రీ విభాగం వారు చిన్న పిల్లల పంటి సంరక్షణార్థం జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహనకై నాటక ప్రదర్శన జరిపారు.పేషంట్స్‌కి “జీరో క్యావిటీస్ ” మరియు “ బెస్ట్ స్మైల్” అవార్డులు బహుకరించారు.ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ డా॥పి.మహేశ్, డిపార్ట్‌మెంట్ హోచ్‌ఓడి డా॥రాజేంద్ర రెడ్డి, ప్రోఫెసర్ డా॥ ఎమ్ కిరణ్మయి, అసెస్టెంట్ ప్రో డా॥డి.లలితేవి మరియు పిజి, యుజి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మైబూబ్ సుభాని దర్గా గంధం ఊరేగింపు

*నాగార్జునసాగర్, నవంబర్14, ప్రభాతవార్త:*



పైలాన్ కాలనీలోని మైబూబ్ సుభాని దర్గా గంధం ఊరేగింపు మంగళవారం ఘనంగా నిర్వహించారు. మహబూబ్ సుభాని దర్గా నిర్వాహకులు భాషా మాట్లాడుతూ డ్యాం సమయంలో ఈ మహబూబ్ సుభాని దర్గాను ఏర్పాటు చేయడం జరిగిందని ఆనాటి నుండి ఈదర్గా వద్ద ప్రతి సంవత్సరం ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ ఏడాది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అన్నారు. దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థనకు నిర్వహించామని తెలిపారు. రఫీ యూసఫ్ తదితరులు ఉన్నారు.

## పిట్టలగూడెం మైనార్టీ కళాశాలలో ఘనంగా బాలల దినోత్సవం

**గుర్రంపోడ్, నవంబర్ 14, ప్రభాతవార్త:** పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ ఫారూఖ్ నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. నెహ్రూ ఆశయ సాధనకు ప్రతి విద్యార్థి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సరిత, శ్రీనివాస్, విజయ్, సైదులు, పిఈటి జావిద్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికల పట్ల నమ్మకాన్ని, విశ్వాసాన్ని కలిగించేందుకు ఫ్లాగ్ మార్చ్

### హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త: హుజురాబాద్ నియోజకవర్గంలో జరగబోయే సార్వత్రిక శాసనసభ ఎన్నికల్లో ప్రజలకు ఓటు పై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించే ఉద్దేశ్యంతో పోలీసులు బిఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందని హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి అన్నారు. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ప్రధాన వీధుల గుండా పోలీస్ అధికారులు, బిఎస్ఎఫ్ బలగాలు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి హుజురాబాద్ ఏసిపి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలు 2023 లను ప్రశాంతంగా జరిపించే క్రమంలో మూడు కంపెనీల బిఎస్ఎఫ్ బలగాలు నియోజక వర్గానికి చేరుకు న్నాయని తెలిపారు. ఇప్పటికే నియోజక వర్గంలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి పకడ్బందీగా పర్యవేక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు బిఎస్ఎఫ్ బలగాలు జిల్లా యంత్రాగాలతో మమే కమై విధులు నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి జీవన్ రెడ్డితో పాటు సిఐలు బర్పాటి రమేష్, బొల్లం రమేష్, కిషోర్, ఎస్ఐలు శ్రీధర్, రాజేష్, రామకృష్ణ, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, బిఎస్ఎఫ్ బలగాలు తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో ప్రణవ్ కు బ్రహ్మరథం పట్టిన ప్రజలు

కమలాపూర్, ప్రభాత వార్త:



తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూరుతుందని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్ అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రచారంలో భాగంగా కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి, కానిపర్తి, దేశరాజుపల్లి, ఉప్పల్, ఉప్పులపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల ప్రణవ్ ప్రచారం నిర్వహించగా ప్రజలు బ్రహ్మరథం పడుతూ ఘన స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్ళు, కోలాటాలతో యువ నాయకునికి ఆత్మీయ స్వాగతం తెలిపారు. ప్రజలకు అభివాదం చేస్తూ ముందుకు సాగిన ప్రణవ్ చిన్న పెద్దలను కలుస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో దేశం సస్యశ్యామలంగా ఉందని అన్నారు. మహిళా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మహిళలు సుబిక్షంగా ఉంటేనే ఇల్లు చక్కదిద్దుతుందని తద్వారా గ్రామం, రాష్ట్రంతో పాటు దేశం కూడా సుబిక్షంగా ఉంటుందని మహిళా సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెద్దపీట వేసిందని ఈ సందర్భంగా మహిళలకు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి మహిళకు నెల నెల రూ. 2500 అకౌంట్ లో జమ చేస్తామని, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మహిళ ఉచిత బస్సు ప్రయాణం చేసే విధంగా అవకాశం కల్పించామని, మహిళలు అరిగోస పడకుండా ఉండటానికి రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ను కూడా అందిచేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. మహిళలు ఆనందంగా ఉంటే అన్ని రంగాలలో ముందుకు వెళ్తారని, మహిళా మూర్తులంతా ఏకమై మీ బిడ్డ లాంటి నన్ను ఆశీర్వదించాలని, మహిళా మణులను కోరారు. ఈ ఎన్నికల్లో ప్రభుత్వానికి చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం వచ్చాక గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుండవు చరణ్ పటేల్, సీనియర్ నాయకులు తవుటం రవీందర్, బాలసాని రమేష్, దేశిని ఐలయ్య, తిప్పారపు యుగంధర్, వంశీ, జనగాని శివకృష్ణ, ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తల్లిదండ్రుల కలలను నిజం చేయాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రులు కన్న కలలను నిజం చేయాలని ఎలిగేడు మండలం లాలపల్లె ఎంపీపీ ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బొల్లం ప్రవీణ్ అన్నారు. మంగళవారం భారతదేశ తొలి ప్రధానమంత్రి నెహ్రూ పుట్టినరోజు పిల్లల దినోత్సవం నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగిన విద్యావంతులను ఆదర్శంగా తీసుకొని చదువుల్లో రాణించాలన్నారు. నెహ్రూకు పిల్లలన్న గులాబీలు అన్న అమిత ప్రేమ ఉండడం వల్లనే నెహ్రూ జయంతిని చిల్డ్రన్ డే గా జరుపుకుంటామని పిల్లలకు వివరించారు. పిల్లలే ఉపాధ్యాయులుగా తరగతులు నిర్వహించడం మానసిక ధైర్యాన్నిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సునీత,అంగన్వాడీ కార్యకర్త వసంత లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



దేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామం అంగన్వాడీ కేంద్రం-2లో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో అలరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సంకోజు పద్మారాణి ప్రీస్కూల్ పిల్లలు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్

ధర్మపురి,ప్రభాతవార్త : ఎన్నికల్లో భాగంగా ధర్మపురి మండల కేంద్రంలో మంగళవారం సెంట్రల్ ఫోర్స్ దళాల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.స్థానిక పటేల్ గార్డెన్ నుండి బిఎస్ఎఫ్ దళాలు ఫ్లాగ్ మార్చ్ ప్రారంభించి స్థానిక గాంధీ,నంది,అంబేద్కర్,వివేకానంద విగ్రహాల మీదుగా వెళ్లి స్థానిక ఎస్‌హెచ్ గార్డెన్ వరకు నిర్వహించారు.కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ భీంరావ్,డిఎస్పీ రవీంద్రకుమార్,బిఎస్ఎఫ్‌డి ఎస్పీలు సురేష్,దీపాంకర్, స్థానిక సిఐ రమణమూర్తి,ఎస్సైలు,సిబ్బంది పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

కమలాపూర్, ప్రభాతవార్త:



హుజురాబాద్ నియోజకవర్గంలోని కమలాపూర్ మండలంలో బిజెపికి భారీ షాక్ తగలినట్లైంది. బిజెపి నుంచి పలువురు నాయకులు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మంగళవారం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి దేశరాజుపల్లి గ్రామంలోని బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి పాషా, కార్యదర్శి సదయ్య, బూత్ అధ్యక్షుడు కృష్ణలతో పాటు 50మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్దిని చూసి ఆకర్షితులైన చాలామంది బిఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలిని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండ్యాల రవీందర్ రెడ్డి, శైలజ, నాగేంద్ర, దాసరి రమేష్, గుబిరె సుగుణాకర్ రావు, సింగిల్ విండో చైర్మన్ పేరాల సంపత్ రావు, తక్కలపల్లి సత్యనారాయణ రావు, ఇంద్రసేనా రెడ్డి, ప్రదీప్ రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కేడీసీసీ బ్యాంకు వారి అవగాహన సదస్సు

జూలపల్లి,ప్రభాతవార్త :



కేడీసీసీ బ్యాంకు వారి అవగాహన,ఈ మేరకు మంగళవారం రోజున జూలపల్లి మండలం కుమ్మరికుంట గ్రామంలో కేడీసీసీ బ్యాంక్ వారు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి బ్యాంకు వినియోగదారులకు కేడీసీసీ బ్యాంకు ద్వారా క్రాప్ లోన్స్ 7 శాతం వడ్డీ,లాంగ్ టర్మ్ లోన్స్ పై 10.5 శాతం వడ్డీకీ రుణాలను అందిస్తున్నామని,ఫిక్స్డ్ డిపాజిట్‌పై 7.5 శాతం వడ్డీ ఇస్తున్నామని,ప్రతి ఒక్కరూ నార్మల్,ఆక్సిడెంటలు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ శ్రీలత,సూపర్వైజర్ చెంద్రా రెడ్డి,ఎఫ్ఎల్ సి అనిల్,ఏఈవో శ్రీవాణి,సీఈవో సురేష్,స్టాఫ్ అసిస్టెంట్ కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మధుమేహ దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త: మధుమేహ దినోత్సవం గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతనవ జంతుశాస్త్ర విభాగ అధ్యాపకులు బిక్షమయ్య సౌజన్యంతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు మధుమేహ వ్యాధిపై కలిగి ఉండి, ఇలాంటి మహమ్మారి రాకుండాపాటించాల్సిన ఆహార మరియు వ్యాయామ విషయాలపై క్లుప్తంగా వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పిట్ల దాసు, ఐక్యూఏసీ కో-ఆర్డీనేటర్ శ్రీవల్లి, అధ్యాపకులు ఆదివిష్ణు, శ్రావణ్‌కుమార్, అంజనేయులు, వాణి, ధర్మపురి, మనోహార్, కృష్ణ ప్రసాద్, విజయ్, ఉమారాణి, శైలజలతో పాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సమగ్ర సమాచారం సేకరించండి

**కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు రాజేష్ కుమార్**
**క్షేత్రస్థాయిలో క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిశీలన**

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 14, ప్రభాతవార్త*



వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల సమగ్ర సమా చారం సేకరించాలని కేంద్ర ఎన్నికల పోలీస్ పరిశీలకులు రాజేష్ కుమార్ అన్నారు. మంగళవారం వరంగల్ (తూర్పు) 106 నియోజకవర్గ పరిధిలో గుర్తించ బడిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పోలీసు పరిశీలకులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ ఏర్పాట్లను గురించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కొత్తవాడలోని ఏకశిలా స్కూల్, తుమ్మల కుంటలోని ప్రగతి స్కూల్, మండిబజార్ ప్రాంతంలోని కిడ్డి హైస్కూల్, సుఫా స్కూల్, ఎల్లంబజార్ ప్రాంతంలోని పూర్ణోదయ స్కూల్, ఖిల్లా వరంగల్ ప్రాంతంలో గల ఆరెల్లి బుచ్చయ్య పాఠశాల, పెరువాడలో గల ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల యందు పోలింగ్ కేంద్రాలను పోలీసు అబ్జర్వర్ పరిశీలించారు. అనంతరం పోలీసు ఏసీపీ బోనాల్ కిషన్ క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గురించి తెలియజేస్తూ వరంగల్ (తూర్పు) నియోజక వర్గంలో మొత్తం 230 పోలింగ్ కేంద్రాలలో 57 కేంద్రాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గురించిన గత నేర చరిత్ర, ఆ ప్రాంతంలో గల రౌడీషీటర్ల నేర చరిత్రపై సమాచారం సేకరించాలని, రాజకీయ పార్టీల ప్రాధాన్యం, సున్నితత్వం, మిశ్రమ సంస్కృతి ఉన్న ప్రాంతాల ఏమైనా ఉన్నాయో గుర్తించాలని, వాహనాలు సులు వుగా వెళ్లి తిరిగి రావడానికి మార్గాలు అన్వేషించాలన్నారు. గుడుంబా, మద్యంతో పాటు వివిధ మత్తు పదార్థాల ప్రభావం ఈ ప్రాంతా ల్లో ఏ మేరకు ఉంటుందో కనీస అవ గాహన కలిగి ఉండా లని, అదనపు బలగాల మోహరింపుపై ప్రత్యేక కార్యా చరణ ఉండాలన్నారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్‌కాస్టింగ్ జరగాలని, రోజువారి కార్యక లాపాలపై లా అండ్ ఆర్డర్ ప్రకారం తీసుకున్న చర్యలు, కేసుల నమోదు గురించి అధికా రులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీసు బోనాల కిషన్, సర్కిల్ ఇన్స్పెక్టర్లు వెంకటేశ్వర్లు, సురేష్ గౌడ్‌తో పాటు పోలీసు పరిశీలకులు లైజన్ ఆఫీసర్ నిస్సార్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ నిండుమనసుతో ఆశీర్వదించాడు- గెలుపు నాదే

**- సభను విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు**
**-నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి**

*నర్సంపేట, నవంబర్ 14, ప్రభాతవార్త*



బిఆర్ఎస్ ఆశీర్వాద సభను సక్సెస్ చేసినందుకు నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలు, అభిమానులకు నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళవారం విలేకరులు ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లా డుతూ 50 శాతం ఓటర్లు సభలో పాల్గొన్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిండు మనస్సుతో దీవించారు. నియోజకవర్గంలో చేసిన పనులను కేసీఆర్ విశ్లేషించి ప్రజలకు వివ రించారని అన్నారు. హైదరాబాద్‌కు వస్తే పనులు పూర్తి చేసుకుని నర్సంపేట ప్రజలకు అందు బాటులో ఉంటాడని కితాబు ఇవ్వడం ఆనందంగా ఉందని అన్నారు. నియోజకవర్గ పరిధిలో చేసిన విద్యా వైద్య రంగంలో అభివృద్ధి కేసీఆర్ వివరించారని, గతంలో వచ్చిన మెజారిటీ అధిగ మిస్తానని అన్నారు. గ్రామాల్లోని ప్రజల ఆలో చనకు అనుగుణంగా పని చేస్తున్న బిడ్డను, నియోజకవర్గంలో అన్ని రంగాల్లో పట్టు ఉన్న నేతను, దానికి అనుగుణంగా పలు అభివృద్ధి పనులు చేశానని అన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి కావాలంటే మళ్లీ అవకాశం కల్పించండని అన్నారు. నియోజకవర్గ పరిధిలో సమస్యలు ఇప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు సమస్యల పట్ల అవగాహన లేదని అన్నారు. కరోనా కష్టకాలంలో మీకు అందుబాటులో ఉన్న, నాతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు సేవలం దించారని అన్నారు. నియోజకవర్గంలో గతంలో గ్రామాల్లో ఉన్న పెండింగ్ పనుల పురోగతిని చూస్తే అర్థమవుతుందని అన్నారు. చెన్నా రావుపేట లోని అమీనాబాద్‌తో పాటు అన్ని గ్రామా ల్లో పార్టీలక తీతంగా డెవలప్ చేసిన బిడ్డనని, ఘర్షణలతో నర్సంపేట నియోజక వర్గంలో వెనుకబడి ఉన్న నర్సంపేటకు వైద్య రంగంలో రూ.350 కోట్ల నిధులు తెచ్చానని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, స్వయం పాలన పైనే ఓట్లు అడుగుతాం, ఇప్పటికే 50 శాతం ప్రచారం పూర్తి చేశాం, గత 60 ఏళ్లుగా పెద్దోల్లు చేయని పనులు ఒకే టర్ములో పూర్తి చేసిన చిన్నోన్ని అని అన్నారు. పాకాల, రంగాయ చెరువు ప్రాజెక్టు కోసం ఎమ్మెల్సీ పదవులను సైతం వదులు కొన్న, నాపై పోటీ చేసిన ఇద్దరు నేతలు అనుభవం ఉన్న నేతలు, 2014లో నన్ను ఓడించి ఏం సాధించారు, అభి వృద్ధి ఎక్కడ చేశారని అన్నారు. మళ్లీ ఇప్పుడు అదే విధానంతో నన్ను ఓడిం చేందుకు వన్నాగం వన్నారని అన్నారు. నర్సంపేట నియో జకవర్గ ప్రజలు చైతన్యవంతులు, వారి కుట్రలు గమనించుందని అన్నారు. సభ విజయ వంతం చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలియ జేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీపై పదేపదే కంప్లైంట్ చేస్తున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పై అసత్య పదజాలం వాడుతున్నారని అన్నారు. వయస్సులో పెద్ద వారు అలామాట్లాడొచ్చా, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పి వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకట నారాయణ గౌడ్, కౌన్సిలర్ దార్ల రమాదేవి, నల్లా మనోహర్‌రెడ్డి, రావుల సతీష్, గంప రాజేశ్వర్‌గౌడ్, బండి ప్రవీణ్, సుకినె రాజేశ్వర్‌రావుపాల్గొన్నారు.

# నరకయాతనలో నర్సింగ్ విద్యార్థులు ..!

మొదటి పేజీ తరువాయి :

విద్యను అందిస్తున్నాయి. కన్వీనర్ కోటా సీట్లను యూనివర్సిటీ ద్వారా ప్రవేశాలు కల్పిస్తుంటారు. అదేవిధంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్లను నర్సింగ్ కళాశాల యాజమాన్యాలు భర్తీ చేస్తాయి. వీటిలో ప్రస్తుతం కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ నిబంధనలు విద్యార్థులకు ఇబ్బంది కల్పిస్తూ, 2వేల మేనేజ్‌మెంట్ కోటా సీట్లు భర్తీ కాలేదు. ఖాళీగా ఉన్నాయి. కావున ఇండియన్ నర్సింగ్ కౌన్సిలింగ్ సర్క్యూలర్ ప్రకారం కన్వీనర్ కోటా సీట్ల లాగానే మేనేజ్‌మెంట్ కోటా సీట్లను కూడా సున్నా ఎంసెట్ లేదా నీట్ క్వాలిఫికేషన్ ప్రకారం భర్తీ చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్రంలోని నర్సింగ్ చదివే విద్యార్థులు కోరుతున్నారు. గత 10 సంవత్స రాలుగా విద్యార్థులు ఇంటర్ (బైపీసీ)లో సాధించిన మార్కుల ఆధారంగా కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వరంగల్ వారు బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నారు. కానీ ఈ సంవత్సరం ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ (ఐఎన్సీ) మార్గదర్శకాల ప్రకారం విశ్వ విద్యాలయం అడ్మిషన్ సిస్టంను మార్చింది. కన్వీనర్ కేటగిరికి ఎంసెట్ 63000 వరకు ర్యాంకు, మేనేజ్‌మెంట్ కేటగిరికి నీట్ పరీక్ష ర్యాంకు ప్రవేశపెట్టింది. మార్చిన నిబంధనల ప్రకారం ఈ సంవత్సరం అక్టోబర్ 17న రెండు వెబ్ కౌన్సిలింగ్‌లు నిర్వహించగా 3వేల సీట్లు భర్తీ చేయబడ్డాయి. అర్హత కలిగిన విద్యార్థుల కొరత కారణంగా 3,500ల సీట్లు మిగిలినవి. తమిళ నాడు, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలలో అడ్మిషన్ ప్రమాణాలను సడలించి ప్రవేశ పరీక్షలలో 0 శాతం పర్సంటైల్ విద్యార్థులకు ప్రవేశ అర్హత కల్పించగా తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు అన్యాయంపై ఆందోళనకు దిగిన సందర్భాంగాలు సైతం లేకపోలేదు. అడ్మిషన్ ప్రమాణాలను సడలించాలని అభ్యర్థించారు. నర్సింగ్ కళాశాలల మేనేజ్‌మెంట్‌ల అభ్యర్థనతో ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ నవంబర్ 07 ప్రవేశ ప్రమాణాలను సడ లించింది. అర్హత పరీక్షకు హాజరైన 0 శాతం పర్సంటైల్ విద్యార్థులకు బీఎస్సీ నర్సింగ్ కోర్సు కన్వీనర్ మేనేజ్‌మెంట్ కోటగిరికి అడ్మిషన్ ప్రవేశంకు విద్యా ర్థులను అనుమతించింది. ఈ నెల 7న కాళోజీ నారాయణ రావు యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వారు కొత్త సర్క్యూలర్‌ను విడుదల చేస్తూ కన్వీనర్ కోటా సీట్ల వారికి మాత్రమే అడ్మిషన్ నిబంధనలను సడలించి 0 శాతం పర్సంటైల్ ఎంసెట్/నీట్ అర్హతను కల్పిస్తూ విద్యార్థులకు బీఎస్సీ నర్సింగ్ ప్రవేశమునకు అనుమతి ఇచ్చి, మేనేజ్‌మెంట్ క్యాటగిరి కోటా సీట్ల నిబంధనలను సవరించలేదు, ప్రవేశమునకు అనుమతి ఇవ్వలేదు. ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ ఇచ్చిన సడలింపును యూనివర్సిటీ వారు మేనేజ్‌మెంట్ కేటగిరి పాటించలేదు. మేనేజ్‌మెంట్ కోటాలో ప్రవేశం కోరుతున్న 2వేల మంది నర్సింగ్ విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది. కన్వీనర్ కోటాలో కేఎన్ఆర్ యూనివర్సిటీ సడలించిన నిబంధనలను మేనేజ్‌మెంట్ కోటా సీట్లను కూడా వర్తింపజేసి ఈ విద్యా సంవత్సరమును కాపాడి గిరిజన గ్రామీణ పేద విద్యార్థులకు న్యాయం చేయాలని విద్యార్థులు వేడుకుంటున్నారు...

# కోటగుళ్ల అభివృద్ధికి ప్రతిపాదనలు

**-రాష్ట్ర పురవస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్**
**-కోటగుళ్లు, రెడ్డి గుడి పరిశీలన**

*భూపాలపల్లి(గణపురం), నవంబర్ 14, ప్రభాతవార్త*



గణపురం మండలకేంద్రంలో కాకతీయులు నిర్మించిన శ్రీ భవనాల సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ, రెడ్డి గుడిల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు రాష్ట్ర పురవస్తు శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాములు నాయక్ అన్నారు. మంగళవారం ఆయన కోటగుళ్ల సముదాయాన్ని రెడ్డి గుడులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ..కాకతీయులు నిర్మించిన ఆలయాలను పరిశీలించి వాటి అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఆలయాల పునరుద్ధరణకు నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామన్నారు. ఆయన వెంట వరంగల్ అసిస్టెంట్ డైరెక్టర్ మల్లు నాయక్ అన్నారు.

# బాలలు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత లక్ష్యాలను సాధించగలరు

మొదటి పేజీ తరువాయి :

బాలలు ఆరోగ్యంగా ఉంటేనే ఉన్నత లక్ష్యాలను సాధించగలరని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా మంగళవారం బాలసదనంలో మహిళా శిశుసంక్షేమ శాఖ జిల్లా పరిరక్షణ విభాగం, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ పాల్గొని బాలబాలికలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో బాలుర కోసం చిల్డ్రన్ హోం అవసరం ఉందని, బాలికల బాలసదనంలో రక్షణ సంరక్షణతో పాటు వారికి డ్రాయింగ్, డాన్స్, ఆర్ట్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా వైద్యాధికారి అంబరీష, చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నాగవాణి, సిడిపిఓలు డెబోరా, సభ్యులు డాక్టర్ అశోక్, డేవిడ్, కోఆర్డినేటర్ లక్ష్మి, శిరీష, చైల్డ్ హెల్ప్‌లైన్‌సిబ్బంది పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు వీల్‌చైర్ సౌకర్యాలు

*మహబూబాబాద్, నవంబర్14, ప్రభాతవార్త*



మహబూబాబాద్ జిల్లాలోని ప్రతి పోలింగ్ కేంద్రంలో దివ్యాంగు లకు వీల్‌చైర్ ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. మంగళ వారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో ఉన్న డోర్నకల్, మహబూబాబాద్ రెండు నియోజకవర్గాల్లో 348 లోకేషన్‌లలో 539పోలింగ్ స్టేషన్‌లు ఉన్నాయన్నారు. 348లోకేషన్‌లలో 348 వీల్‌చైర్‌లు ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ నెల 25లోపుగా తహశీల్దార్లు, అంగన్వాడీ సూప ర్‌వైజర్ల ఆధ్వర్యంలో ప్రతి మండల కార్యాలయాలు, మున్సిపాలిటీలకు వీల్‌చైర్స్ పంపించనున్నట్లు తెలిపారు. వీల్‌చైర్స్ సహాయకులుగా 17సంవత్సరాలు ఉండి పార్టీలకు అతీతంగా సేవా దృక్పథంతో ఉన్న యువకులను మాత్రమే వాలంటీర్స్‌గా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 30న పోలింగ్‌ను దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాల వారిగా 348 లోకేషన్‌లలో వినియోగించేందుకు పాఠశాలల్లో వీల్‌చైర్స్ అందు బాటులో ఉంచ తామన్నారు. ముందుగా ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్‌చైర్స్‌తో ట్రైల్‌రన్ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమా వేశంలో జిల్లా మహిళ శిశుసంక్షేమశాఖ అధికారిని వరలక్ష్మి, తహశీల్దారు అశోక్‌కుమార్, సిడిపిఓలు శిరీష, డెబోరా తదితరులు పాల్గొన్నారు.

# ఓటు ప్రాముఖ్యత, ఓటు హక్కులపై అవగాహన సదస్సు

**- ప్రజా చైతన్య యాత్ర**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గ పరిధిలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, రామగుండం నియోజక వర్గ రిటర్నింగ్ ఆఫీసర్ ఆరుణశ్రీ ఆదేశాల మేరకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం స్వీప్ నోడల్ అధికారి స్వరూప రాణి పాల్గొన్నారు. రామగుండం నియోజక వర్గ పరిధిలో చైతన్య రథంతో కళాజాతర బృందం కళాకారులచే గోదావరిఖనిలోని సీతానగర్, రాంనగర్, వినోద నగర్, మార్కెట్ ఏరియా, హనుమాన్ నగర్, శివాజీనగర్, చౌరస్తా ఏరియా, విఠల్ నగర్, 5వ ఇంక్లయిన్ చౌరస్తా ప్రాంతాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఓటు ప్రాధాన్యత గురించి కళాకారులు గేయ, ఆట, పాటలతో ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో మెప్మా సిఓలు, జూనియర్ అసిస్టెంట్‌లు, మున్సిపల్ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, ట్రాన్స్ జెండర్‌లు, ఆర్‌పిలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.




## ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తం నల్ల మనోహర్ రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఆపదలో ఉన్న వారికి ఆపన్నహస్తంగా నల్ల మనోహర్ రెడ్డి. పెద్దపల్లి పట్టణంలోని బండారికుంటకు చెందిన సార్ల భార్గవ కుమారుడు 3 సంవత్సరాల సార్ల కార్తీక్ బ్లడ్ ఇన్ఫెక్షన్‌తో ప్రాణాపాయ స్థితిలో బాధపడుతూ హైదరాబాద్‌లోని రెయిన్‌బో ఆసుపత్రిలో అడ్మిట్ కాగా బిల్ 28లక్షల 60వేలు అయ్యింది. వారు 9లక్షల 60వేలు చెల్లించగా, మిగతా 19లక్షల రూపాయలు ఎన్‌జిఓ ద్వారా యువజన నాయకులు, నల్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు నల్ల మనోహర్ రెడ్డి ఇప్పించి, ఆ కుమారుని ప్రాణానికి అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆ బాలుడు ఆసుపత్రి నుంచి డిస్‌ఛార్జ్ కాగా, ఈ మేరకు సోమవారం వారి ఇంటికి వెళ్లి ఆయన పరామర్శించి, మనోధైర్యం అందించారు.

## బిఎల్‌ఓలు పారదర్శకంగా విధులు నిర్వహించాలి

చందుర్తి, ప్రభాతవార్త.



సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని బిఎల్‌ఓలు పారదర్శకంగా విధులు నిర్వహించాలని చందుర్తి ఎంపిడిఓ రవీందర్, డిప్యూటీ తహశీల్దార్ శ్రీలతలు అన్నారు. చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బిఎల్‌ఓలకు పోల్ చిట్టీలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఎల్‌ఓలు ఇంటింటా తిరుగుతూ ప్రతి ఓటర్‌కు పోల్ చిట్టీ అందే విధంగా చూడాలని అన్నారు. కుటుంబానికి సంబంధించిన పోల్ చిట్టీలు ఇంటి యాజమానికి అందజేసి సంతకాలు తీసుకోవాలని అన్నారు. బిఎల్‌ఓలు ఎన్నికల విధులు సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అలాగే ఓటర్ అవగాహన పుస్తకాలను కూడా ఇంటింటికి అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ ఎల్లయ్య, ఆర్ఐ రవి, ఎన్నికల సిబ్బంది, అన్ని గ్రామాల బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన మర్రిగడ్డ సర్పంచ్

ముత్తారం, ప్రభాతవార్త.



చందుర్తి మండలం మర్రిగడ్డ సర్పంచ్ నేతికుంట జలపతి ఇదే గ్రామానికి చెందిన గుర్రం మధు తలకు సంబంధించ శస్త్ర చికిత్స అవసరం ఉండగా, రక్తం తక్కువ ఉండటంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ జలపతి, మాజీ ఉప సర్పంచ్ బొడిగే అనిల్ మంగళవారం ప్రతిమ ఆసుపత్రిలో రక్తదానం చేశారు. రక్తదానం చేసిన సర్పంచ్ జలపతి, అనిల్‌ను గ్రామస్తులు అభినం దించారు.

## కృష్ణవేణి లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

రామగిరి-ప్రభాతవార్త



మాజీ ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 135వ జన్మదిన వేడుకలు రామగిరి మండలం కల్వచర్ల లోని కృష్ణవేణి ట్యాలెంట్ స్కూల్ మరియు బేగంపేట లోని సాయి ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో పిల్లల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి,ప్రదానోపాద్యాలు బర్ల శ్రీనివాస్ ఆద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన తరువాత నెహ్రూ జీవిత చరిత్ర గురించి చిన్నారులకు పాటల ద్వార వినిపించారు.ప్రీ ప్రైమరీ పిల్లలు వివిధ వేశాదారణలోఆకట్టుకున్నారు.అలాగే విద్యార్థిని,విద్యార్థులు చేసిన నృత్యప్రదర్శన కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షనగా నిలిచాయి.ఈ వేడుకలలో బాగంగా విద్యార్థిని,విద్యార్థులకు వ్యాసరచన,చిత్ర లేఖనం,పాటల పోటీలు,ఫాన్సీ డ్రెస్ పోటీలను నిర్వహించి అనంతరం ఉపాద్యాయుని,ఉపాద్యాయులకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో డేరెక్టర్స్ శ్రీధర్‌బాబు,అనిల్ కుమార్ రెడ్డి,రంజిత్ రెడ్డి,ఉపాద్యాయుని,ఉపాద్యాయులు,విద్యార్థిని,విద్యార్థుల తల్లీదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

బాలల దినోత్సవం గంభీరావుపేట మండలంలోని పలు పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలలో మంగళవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రంలోని అంగన్‌వాడి కేంద్రంతో పాటు మండల పరిధిలోని లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలల దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులే ఉపాధ్యాయులై తరగతి గదులు భోదించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంటి గంగారాం విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేటి బాలురే రేపటి నవ భారత నిర్మాతలన్నారు. వారి బంగారు భవిష్యత్తుకై అంతా కలిసి పనిచేయాలని కోరారు. వివిధ కార్యక్రమాలలో నిర్వహించిన బాలల దినోత్సవంలో అంగన్‌వాడి టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఘనంగా బాల దినోత్సవం

సిరిసిల్ల టౌన్,ప్రభాతవార్త :

భారతదేశ మొదటి ప్రధాని చాచా నెహ్రూ జన్మదినం పరిష్కరించుకొని శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవం పాఠశాలల ప్రిన్సిపల్ రాజిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి, విద్యార్దినిలు ఒకరోజు ఉపాధ్యాయులుగా తరగతులను బోధించారు. అనంతరం పాఠశాలలో సంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థుల నృత్యాలు అలరించాయి.అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని వారికి సరైన విద్యను అందించడం మనందరి బాధ్యత అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాద్యాయిని ఉపాధ్యాయిలు పాల్గొన్నారు.

## వేషాధారణలతో ఆలరించిన చిన్నారులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



గోదావరిఖని గంగానగర్ ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ వేషాధారణలతో అలరించారు. నెహ్రూ, అంబేద్కర్, డాక్టర్ రాధాకృష్ణ, అబ్దుల్ కలాం, అబ్దుల్ కలాం ఆజాద్ వేషాధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎంఎ నిఖిత్ ఫాతిమా, పాఠశాల చైర్మన్ సద్దాం హుస్సేన్, కమిటీ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ వాణి విద్యానికేతన్‌లో బాలల దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీవాణి విద్యానికేతన్ పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు వివిధ వేషాధారణలతో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. యోగా, చిత్ర లేఖనం పోటీలను చేపట్టారు. చిన్నారులు భద్రకాళి, శివుడు, లక్ష్మి, పార్వతీ, సరస్వతీ, ఝాన్సీ లక్ష్మిబాయి, చాచా నెహ్రూ, పండ్ల చెట్లు, డాక్టర్ వంటి వివిధ వేషాధారణలతో అలరించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ప్రేమ్‌కుమార్ హాజరై చాచా నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. క్యాక్రమంలో కరస్పాండెంట్ లక్ష్మణ్ కుమార్, ప్రిన్సిపాల్ మానస, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పోషకులు తదితరులున్నారు.

## స్పందన పాఠశాలలో బాలోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

యైటింక్లయిన్‌కాలనీలోని స్పందన పాఠశాలలో చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని రెండు రోజుల పాటు నిర్వహించే బాలోత్సవంలో విద్యార్థినీ, విద్యార్థులు వివిధ కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. మొదటి రోజులో భాగంగా ప్రిన్సిపాల్ రవీందర్ రావు మంగళవారం నెహ్రూ చిత్ర పటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉదయం చిత్రలేఖనం, కవితా రచన, వేషాదారణ జరుగగా, మధ్యాహ్నం నాటికలు, జానపద నృత్యాలు, సోలో కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విజేతలకు బుధవారం జరిగే బహుమతి ప్రదానోత్సవంలో బహుమతులు అందజేయనున్నట్లు ప్రిన్సిపాల్ రవీందర్ రావు తెలిపారు. కార్యక్రమంలో సుహాసినీ, మాధవి, వనిత, అమల, సుధారాణి, సునీత, పద్మ, సురజా తదితరులున్నారు.



# పల్లె దావఖానలో ప్రజలకు అందని వైద్యం..!

- సమయపాలన పాటించని ఏఎన్ఎం
- పేదోడికి అందని ద్రాక్షల మారిన వైద్యం
- బీపీ, షుగర్ పేషెంట్స్‌కి అందని ఎన్‌సిడి కిట్స్
- వైద్యానికి వచ్చిన రోగులను పట్టించుకోని సిబ్బంది
- ఉప జిల్లా అధికారిని దృష్టికెళ్లినా ఫలితం శున్యం
- వార్త రాస్తే నీ అంతు చూస్తానంటూ రిపోర్టర్‌కి ఏఎన్ఎం బెదిరింపులు





**చింతపల్లి ప్రభాతవార్త :** రోగమొచ్చి సర్కార్ దవాఖానకు వెళ్దామనగానే నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అనే పాట గుర్తుకు వస్తుంది. కానీ స్వరాష్ట్రంలో ప్రభుత్వ దవాఖానల సేవలో కొంత మార్పు రావడంతో ప్రజలు సర్కారు దవకాఖాన బాట పడుతున్నారు. కానీ కొంతమంది వైద్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా కొన్ని ప్రాంతాల్లో సర్కార్ వైద్యం పేదలకు అందని ద్రాక్షగా మారిందని చెప్పకతప్పదు. సర్కార్ ఆసుపత్రుల్లో మెరుగైన వసతులు, ప్రభుత్వ దయాగ్నస్టిక్ సెంటర్లు, ప్రజలకు అందుబాటులో బస్తీ, పల్లె దవాఖానలు ఏర్పాటు చేసి పలు రకాల వైద్య పరీక్షలు చేస్తున్నారు. దీంతో ప్రజలు జబ్బు చేస్తే ప్రభుత్వ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వస్తున్నారు. కేసీఆర్ కిట్టుతో ప్రభుత్వ దవాఖానల్లో ప్రసవాల సంఖ్య కూడా పెరిగింది. ప్రభుత్వ దవాఖానల్లో వైద్య సౌకర్యాలు కల్పిస్తుండటంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం విటినగర్ ప్రాథమిక కేంద్ర పరిధిలోని పోలేపల్లి పల్లె దావాఖాన మాత్రం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తుంది. ఆరు గ్రామాలలో వైద్య సేవలు అందించేందుకు పోలేపల్లిలో పల్లె దవాఖాన ఏర్పాటు చేశారు. ఈ సబ్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న ఏఎన్ఎం సమయపాలన పాటించకుండా, తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తూ, అడిగిన వారితో వితండవాదం చేస్తూ బెదిరింపులకు గురి చేస్తుండడంతో పేదోడికి వైదనం అందని ద్రాక్షల మారిందని పోలేపల్లి రాంనగర్ పల్లె దావఖానా పరిధిలోని తక్కేలపల్లి, బోటిమీదితండా, పాలెం తండా, చహుల తండా, రోటిగడ్డ తండాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ ఆరు గ్రామాల్లో నెలలో వారాల వారిగా వ్యాక్సిన్ విధులు నిర్వహించి, మిగతా రోజుల్లో సబ్ సెంటర్‌లో విధులు నిర్వహించాలి. ఈ గ్రామాలలో గర్భిణీలకు హెల్త్ చెకప్, పిల్లలకు వ్యాక్సిన్ ఇవ్వాల్సి ఉండగా, పది గంటలకు విధులను వచ్చి పన్నెండున్నరకే కొందరికి వ్యాక్సిన్ ఇవ్వకుండానే వెళుతున్నారని, ఇదేంటని అడిగితే మీ గ్రామాలకి వాహనాలు ఉండవు, నాకు వాహనాన్ని కొని పెట్టండి సాయంత్రం ఆరు వరకు విధులు నిర్వహిస్తాము. అయినా మీ గ్రామాలకు నేను ఇంచార్జ్‌ని మాత్రమే ఈ డ్యూటీ నాది కాదంటూ, రేపు సబ్ సెంటర్‌కి రండి ఇస్తాను అంటూ వెళ్తారని గ్రమా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సదుపాయాలు లభిస్తాయని భావించిన ప్రజలకు నిరాశే ఎదురవుతోందని, పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చిస్తున్న పేదోడికి అందడం లేదని వాపోతున్నారు. సౌకర్యాలు సరిగా లేకపోవడం ఒక ఎత్తు అయితే, సమయానికి వైద్యమందించే వారు లేక రోగులు నానా అవస్థలు పడుతున్నారని, విటి నగర్ పిహెచ్‌సి పరిదిలో వీటి నగర్, పోలేపల్లి, కుర్మేడు, కురంపల్లి గ్రామాలలో సబ్ సెంటర్‌లు ఉన్నాయని, ఇక్కడి వైద్య సిబ్బంది సమయపాలన లేకుండా విధులు నిర్వహిస్తున్నారని, ప్రాథమిక ఆరోగ్యాధికారే సమయ పాలన పాటించనప్పుడు సిబ్బంది ఎలా విధులు నిర్వహిస్తారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ఉప కేంద్రాలలో సమయానికి సిబ్బంది లేక వైద్యం కోసం వస్తున్న రోగులను పట్టించుకోకుండా, చీదరించుకుంటూ సరిగ్గా వైద్య సేవలు అందించడం లేదని, బీపీ, షుగర్ టాబ్లెట్స్, పిల్లలకు సర్ది జ్వరానికి మందులు అడిగినా మా పీహెచ్‌సీలో స్టాక్ లేదంటూ, ఏఎన్ఎం మాకు ఇవ్వనిది మేము ఎక్కడి నుండి తెచ్చివ్వాలని ఆశా వర్కర్లకు అంటున్నారని, లక్షలు వెచ్చించి గ్రామాలలో పల్లె దవాఖానలు ప్రభుత్వం ఏర్పాటు చేస్తే విధులు నిర్వహించకుండా, మధ్యాహ్నం అయితే తాళాలు వేసి వెళ్తున్నారని, ఏఎన్ఎంని అడిగితే ఆశాలు లోకల్ రాజకీయాలు చేస్తున్నారని, నేను చెప్పినట్లుగా విధులు నిర్వహించడం లేదని, ఇలా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఇందుకేనా ప్రభుత్వం పల్లె దవాఖానలు ఏర్పాటు చేసిందని పైఅధికారులకు తెలియజేస్తూ వారిపై ఘర్షణలకు దిగుతూ, మేము ఈ పని చేసుకొనే బ్రతుకుతున్నామా అంటూ వారిపైనే వితండవాదం చేస్తున్నట్లుగా సమాచారం.

### రిపోర్టర్‌కే ఏఎన్ఎం బెదిరింపు కాల్

పిల్లలకు వ్యాక్సిన్, గర్భిణీ స్త్రీల చెకప్‌లు, బీపీ, షుగర్ టెస్టులు చేయకుండా అడ్డుకుంటూ ప్రజల ఫిర్యాదు మేరకు నా మీద బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, ఒక ఆడ పిల్లను ఎందుకు ఇబ్బంది పెడుతున్నారని, ఏ ఉద్దేశంతోటి నాపై ఆరోపణలు చేస్తున్నారని, తన విధులను సక్రమంగా నిర్వహించకుండా ఆటంకం కలిగిస్తున్నారని రివర్స్‌లో వార్త కవర్ చేస్తున్న వార్త రిపోర్టర్‌కే సదరు ఏఎన్ఎం కాల్ చేసి నేను నిన్ను వదిలిపెట్టను, వార్త రాస్తే నా సంగతి చూస్తా అంటూ పోలేపల్లి సబ్ సెంటర్ ఏఎన్ఎం బెదిరింపులకు గురి చేయడం గమనార్హం. ఇప్పటికైనా జిల్లా వైద్యాధికారులు స్పందించి లక్షలు వెచ్చించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్లె దవాఖానలో ప్రజలకు మందుల కొరత, సిబ్బంది కొరత లేకుండా సక్రమంగా విధులు నిర్వహించే ఏఎన్ఎంలను, ఆశా వర్కర్లను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

### ప్రాథమిక వైద్యాధికారి వివరణ

పోలేపల్లి పల్లె దవాఖానకు వచ్చే రోగుల పట్ల, సత్ప్రవర్తనతో మెలిగి, సమయపాలన పాటించాలని హెచ్చరించడం జరిగిందన్నారు. ఈ విషయం పునరావృతం అయితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు పరిశీలన

సాధారణ పరిశీలకులు బాలకిషన్ ముండా



**సూర్యాపేట, నవంబర్ 14, ప్రభాతవార్త:** ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని పోలింగ్ కేంద్రాలలో నిర్దేశించిన విధంగా మౌలిక వసతులు ఉండాలని సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల సాదారణ పరిశీలకులు బాలకిషన్ ముండా సూచించారు. మంగళవారం సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో గల చివ్వెంల లోని గుంపుల తిరుమలగిరి రెండు కేంద్రాలు, పెన్‌పహాడ్‌టౌన్‌లో 3 కేంద్రాలు, సింగిపాలెంలో రెండు కేంద్రాల లో మౌలిక వసతులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావలికి లోబడి త్రాగునీరు, లైటింగ్, ప్యాన్స్, విద్యుత్, మరుగుదొడ్లు ర్యాంపులు తప్పకుండా ఉండాలని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అన్ని కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని అలాగే ఖాళీ స్థలాల్లో చెత్తను తొలగించి బ్లీచింగ్ చల్లాలని, జిపి సిబ్బందికి సూచించారు. పోలింగ్ కేంద్రాల వారిగా ఓటర్ లిస్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో లైజన్ అదికారి రమేష్‌నాయక్, రెవెన్యూ అదికారులు రామారావు, నవీన్, పంచాయితీ సెక్రెటరీలు, బిఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది ర్యాండ మైజేషన్



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ

ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకుల సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండ మైజెషన్ ప్రక్రియ నిర్వహించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలపరిధిలోగల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులను(పి.ఓ),అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులను(ఏ.పి.ఓ),ఇతర పోలింగ్ అధికారులు (ఓ.పి.ఓ) బృందాలను రెండవ విడత ర్యాండమైజెషన్ ద్వారా నియోజకవర్గాలకు కేటాయించారు. ఈ ప్రక్రియను సాధారణ ఎన్నికల పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం,అర్.కన్నన్,అవినాష్ చంపావత్ ల సమక్షంలో నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ జిల్లాలో విధులు కేటాయించిన సిబ్బంది ఆయా నియోజకవర్గాల్లో పనిచేస్తూ, నివాసం ఏర్పాటు చేసుకున్న,ఓటుహక్కు కలిగి ఉన్న వారికి వేరే నియోజకవర్గంలో విధులు కేటాయించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, ఎన్నికల సాధారణ పరిశీలకులు అర్.కన్నన్, అవినాష్ చంపావత్,కె. బాలసుబ్రమణ్యం, అధికారులు పాల్గొన్నారు.



## రెండు నియోజకవర్గాల ఎన్నికలకు 812 టీంల ఏర్పాటు

**భువనగిరి ప్రభాతవార్త :** ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సి.ఎస్.మహేశ్వరన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు సమక్షంలో పోలింగ్ సిబ్బంది రెండవ విడుత ర్యాండమైజేషన్ పూర్తి అయ్యింది. భువనగిరి, ఆలేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 566 పోలింగ్ కేంద్రాలకు, తుంగతుర్తి నియోజకవర్గానికి సంబంధించి 61 పోలింగ్ కేంద్రాలకు, మునుగోడు నియోజకవర్గానికి సంబంధించి 126 పెఓలింగ్ కేంద్రాలు, నకిరేకల్ నియోజకవర్గానికి సంబంధించి 59 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి మొత్తం 812 టీములను రెండవ విడుత ర్యాండమైజేషన్ ద్వారా ఎన్నిక చేయడం జరిగింది. ప్రతి టీములో ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు అదర్ పోలింగ్ ఆఫీసర్లు ఉంటారు. భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలకు సంబంధించి ఒక్కొక్క



నియోజకవర్గానికి 5 మహిళా టీములు, ఒక దివ్యాంగుల టీమ్, ఒక యువత టీము ఎన్నిక చేయడం జరిగింది. మంగళవారం జరిగిన రెండవ విడుత ర్యాండమైజేసన్ కార్యక్రమం ద్వారా ఎన్నిక కాబడిన వారికి త్వరలోనే శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి, కలెక్టరేటు పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

కోదాడ రూరల్ (ప్రభాతవార్త):



విద్యార్థులను తీర్చిదిద్ది వారి భవితకు బంగారు బాటలు వేయాలని శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం మురళీకృష్ణ పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీ చైతన్య పాఠశాల టాలెంట్ డిఎస్ కోదాడ నందు బాలల దినోత్సవం సందర్భంగా జరిగిన స్వపరిపాలన దినోత్సవంను పురస్కరించుకొని జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సమాజంలో ఉన్నతమైన పాత్ర ఉపాధ్యాయులదేనని, అటువంటి ఉపాధ్యాయులు తల్లిదండ్రుల పాత్రలను కూడా పోషించి విద్యార్థులు సన్మార్గంలో తీర్చి దిద్దే బాధ్యతను తలకెత్తుకోవాలని వారు తెలిపారు. ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకుగాను ప్రశంసా పత్రం, మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య పాఠశాలల ఆర్.ఏ.దండా వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ బండారు శేషు బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

మునగాల, (ప్రభాతవార్త :



మండలం కేంద్రంలోని న్యూ ప్రజ్ఞ హై స్కూల్ నందు పండిట్ నెహ్రూ జయంతి సందర్భంగా మంగళవారం ఘనంగా స్వపరిపాలన దినోత్సవ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయ వేష ధారణ ధరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి పాఠశాల కరస్పాండెంట్ కాంచాని కృష్ణమూర్తి బహుమతులు అందజేశారు.

## సాయిగాయత్రి విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవం

మునగాల, (ప్రభాతవార్త :



పండిట్ నెహ్రూ జయంతి సందర్భంగా మునగాలలోని సాయి గాయిత్రి విద్యాలయంలో స్వపరిపాలన దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ నేపథ్యంలో విద్యార్థులే ఉపాధ్యాయులై చక్కగా పిల్లలకు విద్యాబోధన చేసి అలరించారు. ఈ కార్యక్రమంలో 5,6,7వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు గారు మండల విద్యాధికారి గారు, జిల్లా విద్యాధికారి గారు, జిల్లా పరిషత్ చైర్మన్ గారు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయంగా నడిపారు. అనంతరం నేటి స్వపరిపాలనా దినోత్సవంలో వారి అనుభవాలను తెలియజేస్త తమకే అవకాశం కలగజేసిన పాఠశాల యాజమాన్యానికి ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేకంగా పాఠశాల ప్రిన్సిపల్ అర్వపల్లి శంకర్‌కు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, ఏవో ప్రభాకర్‌రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## న్యూప్రజ్ఞా హై స్కూల్‌లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

మునగాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని న్యూప్రజ్ఞ హై స్కూల్‌లో బాలల దినోత్సవంను పురస్కరించుకొని పాఠశాలల మంగళవారం స్వాపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కాంచాని కృష్ణ మూర్తి మాట్లా డుతూ.. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు నిరంతరము ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయ వృత్తి బాధ్యతాయుతంగా నిర్వహించి నప్పుడే విద్యార్థులు ఉన్న స్థానం నుండి ఉన్నత శిఖరాలకు చేరుకొనుటకు సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ శాఖ అధికారుల పాత్రలను విద్యార్థులు పోషించి చక్కని ప్రతిభను కనబరిచారు. కలెక్టర్‌గా ఎం.సందీప్, డీఈఓగా చరణ్ తేజ్, ఎంఈఓగా సనా, పాఠశాల కరస్పాండెంట్‌గా కునాల్ సింగ్, హెడ్మాస్టర్‌గా యశస్విని తదితరులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుతంగా ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో ముఖ్యం

కేంద్ర ఎన్నికల పరిశీలకులు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ



స్వేచ్ఛాయుతంగా ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర ఎంతో ముఖ్యమని కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్యభవన్‌లో మైక్రో ఆబ్జర్వర్లకు శిక్షణ కల్పించారు. ఆబర్వర్‌లు ఎన్నికల విధుల్లో కీలక పాత్ర వహిస్తారని, పోలింగ్ విధానాన్ని పరిశీలిస్తూ తప్పిదాలు, ఉల్లంఘనలు జరిగినా వెంటనే రిటర్నింగ్ అధికారుల, ఎన్నికల పరిశీలకుల దృష్టికి తేవాలన్నారు.పోలింగ్ ముందు మాక్ పోల్, ఓటింగ్ గది, పోలింగ్ స్టేషన్‌ను పరిశీలించాలని సూచించారు.అభ్యర్థికి ఒక పోలింగ్ ఏజెంట్ మాత్రమే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చూడాలన్నారు.అదేవిధంగా ఓటర్లు వరుస క్రమంలో వెళ్లి ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఎన్నికలు నిర్వహించేలా మైక్రో అబ్జర్వర్ లు విధులు నిర్వహించాలన్నారు. పోలింగ్ విధానాన్ని పరిశీలించి వారికి ఇచ్చిన ఫార్మాట్ లో అబ్జర్వర్లకు నివేదిక సమర్పించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో పోలింగ్ విధానాన్ని, ఈవీఎం వీవీప్యాట్‌లను ఉపయోగించే విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. అలాగే మైక్రో అబ్జర్వర్లు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఫారం 12 ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్.వి.కర్ణన్, ఎన్నికల సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావత్,అర్. కన్నన్,కె. బాలసుబ్రమణ్యం, అధికారులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

నడిగూడెం, నవంబర్ 14 (ప్రభాతవార్త):



స్థానిక సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో మంగళవారం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. గురుకుల కార్యదర్శి, ఆర్‌సిఓ, కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఈఓ, ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, ఎంఈఓ, ఉపాధ్యాయుల పోస్టులలో విద్యార్థులు చక్కగా వ్యవహరించారు. కార్యక్రమానికి ముందు ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిహెచ్.ధనవిజయలక్ష్మి మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవ నిర్వహణతో ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న ఇబ్బందులు అవగతమవుతాయన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని వృత్తి విలువలను పెంపొందించాలన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. వివిధ పోస్టులలో చక్కగా వ్యవహరించిన వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ ఎం.వసంత, ఎ.రేణుక, సీనియర్ లెక్చరర్లు ఎ.వెంకటేశ్వర్లు, డి.రవికృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలంలో కార్తీకమాస వేడుకలు

నడిగూడెం, నవంబర్ 14 (ప్రభాతవార్త):

మండలంలోని వివిధ గ్రామాలల్లో కార్తీకమాస వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నడిగూడెం, రామాపురం, సిరిపురం, వల్లాపురం, రత్నావరం, శ్రీరంగాపురం తదితర గ్రామాల్లోని శ్రీకోదండ రామస్వామి, ఆంజనేయస్వామి, షిరిడిసాయిబాబా మందిరాల్లో ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తులు అభిషేకాల్లో పాల్గొన్నారు. శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. పవిత్రమైన మాసం కావడంతో కార్తీకమాసానికి ప్రాధాన్యత సంతరించుకుంది. ప్రతి సోమవారం పరమేశ్వరుడికి అభిషేకాలు నిర్వహించి భగవంతుని కృపకు పాత్రులు కానున్నారు. ఉపవాస దీక్షలను ఆచరిస్తారు. ఆలయ అర్చకులు ఎంతో నిష్టతో పూజ కార్యక్రమాలు చేపట్టారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## ఆకాశ దీపోత్సవం

నడిగూడెం, నవంబర్ 14 (ప్రభాతవార్త):

మండల కేంద్రమైన నడిగూడెం శ్రీకోదండరామస్వామి దేవాలయంలో మంగళవారం ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. మంగళవారం పెద్దఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్తీకమాసం ముగిసేంతవరకు నిత్యం ఆకాశ దీపోత్సవాన్ని నిర్వహించనున్నారు. భక్తులు నూనెను ప్రమిదలల్లో పోసి ఒత్తులను వెలిగించారు. ఆకాశ దీపోత్సవంలో కూడా నూనెను వేసి కార య క్రమంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులైయ్యారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆకాశ దీపోత్సవాన్ని అత్యంత ఘనంగా చేపట్టారు. తీర్థ ప్రసాదాల వినియోగంతో ఈ కార్యక్రమాలు ముగిసాయి.

## భవిత విద్యా కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవం

**చిట్యాల,నవంబర్ 14, ప్రభాతవార్త:** భవిత విద్యా వనరుల కేంద్రంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక విద్యార్థులు వివిధ వేషధారణ వేసుకొని ప్రదర్శన చేశారు. ఈ పోటీల్లో పాల్గొన్న ప్రత్యేక విద్యార్థులకు స్వీట్స్ మరియు బహుమతులు హైదరాబాద్‌కు చెందిన ఎన్ఎస్ఆర్ డెవలపర్ అధినేత నల్లమల్లి శ్రీనివాస్ అందజేశారు. ఈకార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు, బోయ శ్రీనివాసులు, ఆవుల గీత, వరలక్ష్మి, సరిత, సిఆర్‌పి జాన్, ప్రవళిక మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చదువుకుని జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించాలి

పెద్దవూర, నవంబర్ 14 ప్రభాతవార్త:

విద్యార్థులు మంచిగా చదువుకుని జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించాలని బుసిరెడ్డి ఫౌండషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి అన్నారు. మంగళవారం సేయింట్ థామస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లోని బాలల దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సేయింట్ థామస్ స్కూల్ ప్రిన్సిపాల్ జాన్ గారి ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాండురంగారెడ్డి గారిని ఈ కార్యక్రమంలో భాగంగా పాండురంగారెడ్డిని, దిలీప్‌రెడ్డిని గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం వైస్ ఎంపిపి యడవలి దిలీప్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ డి ్ట్రిక్ అధ్యక్షుడు ఆడెపు నాగార్జున, ఇస్రం లింగస్వామి, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, గాలి నరేందర్‌రెడ్డి, మదు, యాదయ్య, విద్యార్థులు, టీచర్స్, స్కూల్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.



# నేటి బాలలే రేపటి పౌరులు

ఆలేరు, నవంబర్ 14, ప్రభాతవార్త:

నేటి బాలలే రేపటి పౌరులు అని ప్రముఖ విద్యావేత్త, శ్రీ రామకృష్ణ విద్యాలయం వ్యవహర్త బండిరాజుల శంకర్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం కొనసాగిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చునని ఆయన అన్నారు. చెడు అలవాట్లకు లోనుకాకుండా సంస్కారంతో కూడిన విద్యను పొందాలని విద్యార్థులకు ఉద్భోదించారు. పసి పిల్లలు దేవునితో సమానం అని, వాళ్ల హృదయాలు స్వచ్ఛమైనవని, కల్లా కపటం తెలియని నిష్కల్మషమైనవని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో విద్యాలయ వైస్ ప్రిన్సిపల్ తరిగొప్పుల రమేష్, ఎన్. బీమేస్, జయమ్మ, వాణిశ్రీ, పరమేశ్వరి, అన్నపూర్ణ, ప్రసన్నలక్ష్మి, ఎం. భవాని, స్వరూప, సరస్వతి, దీపిక, లలిత, కవిత, శ్వేత, కె. భవాని, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. .



# నెహ్రూ అశయాల కనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలి

## మిర్యాలగూడ ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ రూరల్, నవంబర్ 14 ప్రభాతవార్త


నేటి బాలలే రేపటి పౌరులు అని, నెహ్రు అశయాలకగుణంగా విద్యార్థిలను తీర్చిదిద్దాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. మంగళవారం మిర్యాలగూడ మండలం అవంతీపురంలోని చెవిటి, మూగ పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవ వేడుకల్లో అమె పాల్గొని నెహ్రు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అమె మాట్లాడుతూ నెహ్రూ అశయాలు అభిభాష మేరకు బాలలు క్రమశిక్షణతో అత్మ విశ్వాసంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీతారాములు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. చాచా నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. అదే విధంగా మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని గాంధీనగర్‌లో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలకు మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత ముఖ్యఅతిధిగా హాజరై నెహ్రు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలు వేషాదారణలు చేసిన చిన్నారులను అభినందించి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రేవతి, టిడబ్ల్యుటిఎస్ సైదమ్మ, భారతి, వాణి, ఎల్లమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని హౌసింగ్‌బోర్డులోని చైతన్య ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు



నిర్వహించారు. వివిధ రకాల వేషాదారణలతో సంస్కృతి కార్యక్రమాలు, అటపాటలతో బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అర్.జయంతి మాట్లాడుతూ సమాజంలో స్థితిగతుల మార్పు గల శక్తి విద్యార్థులకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అర్.నర్సి రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని రామచంద్రగూడెం చౌదరికాలనీలో శిష్య ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెయింట్‌జాన్స్, శిష్య పాఠశాలల చైర్మన్ అలుగుబెల్లి శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ శిరీష, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక పూజలు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ, నవంబర్ 14 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని మెయిన్‌బజార్ శివాలయంలో కార్తీకమాస ప్రత్యేక పూజలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్-నాగలక్ష్మి దంపతులు శాస్త్రోక్త పూజల అనంతరం కార్తీక దీపం వెలిగించి ధ్వజారోహణం చేశారు. అనంతరం అయలన ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, అయల కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య అన్నదాన కార్యక్రమం ప్రారంభం

మిర్యాలగూడ,నవంబర్ 14 ప్రభాతవార్త

అయ్యప్ప సేవా సమితి అధ్వర్యంలో మాలధారణ చేసిన స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం సంస్థ ప్రతినిధులు ప్రారంభించారు. పవిత్ర కార్తీకమాసంలో మాలధారణ చేసే స్వాములకు ఇందిరమ్మకాలనీ 6వ వార్డులో బండి కన్వెన్షన్‌లో ఈనెల 14 నుండి డిసెంబర్ 13 వరకు 30 రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమం చేపడుతున్నట్లు 35వ వార్డు కౌన్సిలర్ కొమ్ము శ్రీనివాస్ తెలిపారు. అయన మాట్లాడుతూ అయ్యప్ప, హనుమాన్, శివ, భవాని, దత్తాత్రేయ, లక్ష్మితిరుపతమ్మ తదితర మాలధారణ చేసిన స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జ్యోతి ప్రజ్వలన గురుస్వామి ఇటిక్యాల సైదులు్, యాదగిరిరెడ్డి, మంత్రాల రుణాల్‌రెడ్డి, రవినాయక్, కాశయ్య, శేఖర్‌రెడ్డి, శశి తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం

నేరేడుచర్లటౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్ ్స క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం భారతదేశ మొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రు జ యంతి, జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా విదా ్యర్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, డ్రాయింగ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. లయన్ ్స క్లబ్ సభ్యుడు మాతంగి సైదులు సహకారంతో లయన్ ్స క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్‌పర్స న్‌పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజిఎఫ్ లయన్ కట్ట శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులునరసాకుమారి, రషీద్‌ఖాన్, శౌరి, కె.వెంకటేశ్వరరావు, నరసింహారావు, మాధవి, కళ్యాణి, స్రవంతి, పద్మావతి, కె.శ్రీనివాస్, పిడి.రవి, నగేష్, కల ్పన, సరస్వతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ప్రగతి విద్యాలయంలో క్రీడా పోటీలు

నేరేడుచర్లటౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త



నేరేడుచర్లలోని ప్రగతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మంగళవారం బాలల దినోత ్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రలేఖనం, వా ్యసరచన, నృత్యం, చదరంగం పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు స్థానిక వాసవి వనితాక్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. అనంతరం వాసవి వనితాక్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి లత కోటేశ్వరరావు, ప్రగతి స్కూల్ ప్రిన్సిపాల్ కొప్పుల భాస్కర్‌రెడ్డిలు మాటా ్లడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు బాలల బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో బాల్యం అమూల్యం, సంతోషమయం, అలాంటి అపురూపమైన బాల్యంపై ఒత్తిడి లేకుండా చూడాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులపై ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వనితాక్లబ్ ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, కోశాధికారి ఈగా భాగ్యలక్ష్మి, సభ్యులు చందా కిషన్, సువర్ణ, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల పరిశీలన

త్రిపురారం,14నవంబర్,ప్రభాతవార్త:

ఈ నెల 30న జరుగనున్న శాసన సభ ఎన్నికల నిర్వహణపై మంగళవారం ఎన్నికల పరిశీ లకులు ఆర్‌వి కర్ణన్ పలు పోలింగ్ కేంద్రాలను పరిశీ లించా రు. మండల కేంద్రంలోని 267,268 పోలింగ్ కేంద్రాలతో పాటు అంజ నపల్లి తదితర గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి



అక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలోని మౌలిక వసుతుల కల్పన,ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై ఆరా తీశారు. ఆయన వెంట జిల్లా అదనపు కలెక్టర్,సాగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె.శ్రీనివాస్,తహసీల్దార్ ప్రమీల, నాయబ్ తహసీల్దార్ సైదులు, ఎంఆర్ఐ గుండెబోయిన సైదులు యాదవ్, నరసింహ, బిఎల్ఓలు ఉన్నారు.

# ఘనంగా పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టినరోజు



త్రిపురారం,14నవంబర్,(ప్రభాతవార్త): స్థానిక లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో మొదటి ప్రధాని పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగవంగా వి ద్యార్థులకు చిత్రలేఖనం, వివిద రకాల ఆటల పోటీలు నిర్వ హించా రు. ఈ సందర్భంగా పాం ‍శాల ప్రిన్సిపాల్ కందిమల్ల దామోదర్ మాట్లాడుతూ మొట్టమొదటి దేశ ప్రధాని అయిన పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ దేశ నిర్మాణానికి అశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెం కట్ె ఓ్డి, ఉపాధ్యాయులు వెంకట్, మహేష్, సైదయ్య, నరసింహారెడ్డి, నాగరాజు, ఇంద్రారెడ్డి, పరమేష్, అహ్మద్, సరిత, క్రాంతి, జ్యోతి, అనంతలక్ష్మి, మాధవి, తదితరులు పాల్గొన్నారు. అదేవిదంగా మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , లిటిల్‌ఫ్లవర్ ఉన్నత పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు వక్తలు నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని విశ్వసించి నెహ్రూ స్ఫూర్తితో బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అం దజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ప్రధానోపాద్యాయులు సత్య నారా యణ, అంజమ్మ, మక్లా నాయక్, దశరథ నాయక్, శ్రీదేవి, దుర్గా మల్లేశ్వరి, కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కందిమళ్ల దామోదర్, వెంకట్, నరసింహారెడ్డి, మహేష్, ఇంద్రారెడ్డి, పరమేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట మండలంలో ఎన్నికల పరిశీలకులు, ఐపీఎస్ అధికారి ఆకస్మిక పరిశీలన

## -పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు అందజేసిన వీపుల్ కుమార్

రాజాపేట ప్రభాతవార్త: రాజాపేట మండలంలో పలు గ్రామాలను మంగళవారం ఎన్నికల పరిశీలకులు, ఐపీఎస్ అధికారి విపుల్ కుమార్ ఆకస్మికంగా సందర్శించారు. మండలంలోని రాజాపేట, రఘునాధపురం, చల్లూరు, పాముకుంట గ్రామాలలోని పోలింగ్ స్టేషన్‌లను పరిశీలించి అక్కడి పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ సమయంలో సిబ్బందికి, ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.





మండలంలో సమస్యాత్మక గ్రామాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యల గూర్చి పోలీసు అధికారులకు వివరించారు. ఓటర్ల సంఖ్య, పోలింగ్ కేంద్రాల వివరాలు, వసతులు, ఇతర అంశాలపై క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని తగు సలహాలు సూచనలు అందించారు. రాజాపేటలోని భవిత దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలను సందర్శించి ఐఈఆర్‌టి సంధ్యను అభినందించారు. ప్రైవేటు పాఠశాలను సందర్శించారు. పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ఆయన క్రైమ్‌ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ నిర్వహణ పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసి, ఎస్‌ఐ సుధాకర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఆయన వెంట రెవెన్యూ అధికారులు, ఏసిపి శివరాంరెడ్డి, యాదగిరిగుట్ట రూరల్ సిఐ సురేందర్ రెడ్డి, రాజాపేట ఎస్‌ఐ సుధాకర్ రెడ్డి, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో బాలల దినోత్సవ వేడుకలు

రాజాపేట (ప్రభాతవార్త):



బాలల దినోత్సవం సందర్భంగా రేణికుంట గ్రామంలో మంగళవారం అంగన్వాడీ కేంద్రాలలో ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్ కుమార్ అంగన్వాడీ విద్యార్థులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ.. బాల్యం అనేది మనిషి జీవితంలో అపురూపమైన దశ అని, చిన్నారులు సంతోషంగా ఎలాంటి కల్మషం రాగద్వేషాలు లేకుండా ఉంటారని, కానీ ఇప్పుడు తల్లిదండ్రులు వారి పిల్లలకు మంచి జీవితాన్ని ఇచ్చే ఉద్దేశంతో చదువుల పేరుతో చిన్నారుల అమూల్యమైన బాల్య జీవిత సమయాన్ని తల్లిదండ్రులు వృథా చేస్తున్నారు. దీనివల్ల పిల్లలు మానసిక వేదనకు గురవుతున్నారని, కాబట్టి పిల్లలకు బాధ్యతతో కూడిన స్వేచ్ఛనిస్తూ వారికి బంగారు భవిష్యత్తును అందించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# గాయత్రి జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లిలోని గాయత్రి జూనియర్ కళాశాలలో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 10న నిర్వహించిన వ్యాస రచన పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన టి.నాగశయన్, ఎం.మణిదీప్, జి.విఘ్నేశ్వరలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఎల్లంకి శ్రీనివాస్ విద్యార్థులనను అభినందిస్తూ, ఉన్నత లక్ష్యాల కోసం సాధన చేయాలని, భవిష్యత్ నిర్మాతలు బాలలేనని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు శాస్త్ర విజ్ఞానాన్ని సరైన పద్ధతిలో వినియోగించుకొని, సన్మార్గంలో క్రమశిక్షణతో భవిష్యత్‌ను తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు సంబంధించిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# సూర్యాపేట వార్త

## నర్సయ్య మృతి పట్ల మంత్రి సంతాపం

పెన్‌పహాడ్, నవంబర్ 14, (ప్రభాతవార్త):



మండల పరిధిలోని చీదెళ్ల గ్రామానికి చెందిన బిఆర్‌ఎస్ సోషల్ మీడియా ప్రతినిధి, పాత్రికేయులు కీర్తి ఎల మంచయ్య తండ్రి కీర్తి నర్సయ్య అనారోగ్యంతో సోమవారం మృతి చెందగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గుంటకండ్ల జగదీస్‌రెడ్డి నర్సయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ ఎంపీపీ నెమ్మాది బిక్షం, పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, పీఎసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, నాయకులు తూముల ఇంద్రసేనారావు, నల్లపు శ్రీనివాస్, మండాది నగేష్, మిర్యాల వెంకటేశ్వర్లు, కీర్తి వెంకట్‌రావు, రణపంగ సైదులు, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల బూతులను పరిశీలించిన పరిశీలకులు

పెన్‌పహాడ్, నవంబర్ 14, (ప్రభాతవార్త):



ఈ నెల 30న అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తుండగా మండలంలోని సింగారెడ్డిపాలెంలోని రెండు, పెన్‌పహాడ్‌లోని మూడు ఎన్నికల బూతులను ఎన్నికల అబ్జర్వర్ బాలకిషన్ ముండే మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా బూతుల్లోని మౌలిక వసతులైన మంచినీరు, విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యాలు పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల బూతుల్లో బూత్ స్థాయి అధికారులు ఎన్నికల నిర్వహించిన వాటిని అన్ని రకాల సౌకర్యాలు ఉండేలా చూడాలని మండల స్థాయి అదికారులు ఎప్పటికప్పుడు బూతులను పరిశీలించాలని సంబంధిత సిబ్బందికి సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఎంఈఓ నకిరేకంటి రవి, ఆర్ఐ సుందరి మట్టయ్య, పంచాయితీ కార్యదర్శులు అఖిల్, శివ, బిఎల్‌ఓలు, ఏఎంఎఫ్‌లు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్‌ఎస్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

మోత్కూర్ (ప్రభాతవార్త):



దత్తప్పగూడెంలోని జడ్‌పిహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాలలో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి, కేక్ కట్ చేసి బాలల దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కత్తుల ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ.. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బి.శ్రీధర్, రామకృష్ణ, శ్రీలత, వెంకటేష్, ధనలక్ష్మి, సతీష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఆర్థికాభివృద్ధిలో సహకార వ్యవస్థలది కీలకపాత్ర

## పోచంపల్లి కో.ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్నాటి బాల సుబ్రహ్మణ్యం

*భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:*

దేశ ఆర్థికాభివృద్ధిలో సహకార వ్యవస్థలది కీలకపాత్ర అని పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ కర్నాటి బాల సుబ్రహ్మణ్యం అన్నారు. 70వ అఖిల భారత సహకార వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌లో సహకార జెండా ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సహకార వ్యవస్థలకు మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఇటీవల ప్రమాదావశాత్తు మృతి చెందిన బ్యాంక్ ఖాతాదారుడైన సీత బాలయ్య వారసులైన సీత వసంతకి న్యూ ఇండియా అష్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్ వారి సౌజన్యంతో అందిస్తున్న జీజేపీఏ(గ్రూప్ జనతా పర్సనల్ ఆక్సిడెంట్) పాలసీ భీమా మొత్తం రూ.లక్ష అందజేశారు. సీఈఓ సీత శ్రీనివాస్ మాట్లాడుతూ.. బ్యాంక్ అందిస్తున్న పిఎంజేజేబివై, పిఎంఎస్ బివై, జీజేపిఎ పాలసీలను ఖాతాదారులందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ సూరేపల్లి రమేష్, డైరెక్టర్లు సీత దామోదర్, భోగ విజయ్ కుమార్, చిక్క కృష్ణ, పున్న లక్ష్మీ నారాయణ, కొండమడుగు ఎల్లస్వామి, కడవేరు కవిత, పిల్లలమర్రి అర్చన, రాపోలు వేణు, బిట్టు భాస్కర్, మేనేజర్లు రాచకొండ మధుసూదన్, రచ్చ శ్రీనివాస్, తూరుపు చంద్రశేఖర్ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



# నేటి బాలలే రేపటి పౌరులు

*మోటకొండూర్, ప్రభాతవార్త :*

నేటిబాలలే రేపటి పౌరులని మహాత్మజ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి అన్నారు. మండలం కేంద్రంలోని మహాత్మజ్యోతిబాపూలే బీసీ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. భారతదేశంలో ప్రతి ఏడాది నవంబర్ 14న బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నారని అన్నారు. చాచా నెహ్రూ అని బాలలంతా ప్రేమగా పిలుచుకునే, భారతదేశ తొలి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పుట్టిన రోజు, ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టమని, నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని నెహ్రూ అనేవారని, రేపటి దేశ పురోగతికి నేటి బాలలే పాటుపడతారని ఆయన బలంగా నమ్మేవారన్నారు. ఈ సందర్భంగా నెహ్రూ పుట్టిన రోజైన నవంబర్ 14ను బాలల దినోత్సవంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. నవంబర్ 14వ రోజు పూర్తిగా బాలలకు ప్రత్యేకమైన రోజని, బాలల దినోత్సవం నాడు, పాఠశాలల సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. పిల్లలు వివిధ వేషధారణల దుస్తులు ధరించి, ప్రత్యేక ప్రదర్శనలు ఇస్తూ ఆకట్టుకున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ బోధనలు, వారసత్వాన్ని గుర్తు చేశారు. అనంతరం చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పిస్తారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 16న శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మండల పూజ ప్రారంభోత్సవం

*భువనగిరి ప్రభాతవార్త:*



శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరి నగర్ 18వ మండల పూజ మహోత్సవ ఆహ్వానం బ్రోచర్‌ను పాలకవర్గం ఈ చల్ల సమావేశం నిర్వహించి విడుదల చేశారు. ఈనెల 16 గురువారం రోజున మండల పూజా ప్రారంభోత్సవం, మహా సుదర్శన హోమం బ్రహ్మశ్రీ శివ కిరణ్ శర్మ చండీ ఉపాసకులచే అత్యంత వైభవముగా నిర్వహించబడును అని ఆలయ చైర్మన్ బెల్లి వెంకటేష్ తెలిపారు. శుక్రవారం మహా లింగార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు నూనె వెంకన్న, సెక్రటరీ దిడ్డి సత్యం, కోశాధికారి శ్యాంసుందర్ ఘటాని, ఆలయ మాజీ చైర్మన్‌లు అయితే రాములు, మంచాల ప్రభాకర్, ఆలయ ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, సభ్యులు పాలకుర్తి వేణుమాధవ్ తదితరులు పాల్గొన్నారు.

# నెమిల హైస్కూల్‌లో నెహ్రూ జయంతి వేడుకలు

*రాజాపేట ప్రభాతవార్త:*

జాతీయ బాలల దినోత్సవ వేడుకల్లో భాగంగా నెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నెహ్రూ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. పిల్లలంటే ఎంతో ఇష్టపడే నెహ్రూ తన జీవితాన్ని దేశాభివృద్ధికి అంకితం చేశాడని, రేపటి తరం మొత్తం బాలలదేనని, దేశ మొదటి ప్రధానిగా పంచశీల సూత్రాలకు అనుగుణంగా, దేశాల మధ్య సత్సంబంధాలను పెంపొందింపజేశాడని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా పాడిన పాటలు, చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, శ్రీమతి, బగ్గరెడ్డి, హసనొద్దీన్, మల్లేశ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుట్టలో విస్తృత పర్యటన చేసిన పోలీసు అబ్జర్వర్ విపుల్‌కుమార్

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



విపుల్ కుమార్, ఐపీఎస్, పోలీస్ అబ్జర్వర్ మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని సైదాపురం గ్రామం, గౌరాయపల్లిలో గల పోలింగ్ స్టేషన్లను పరిశీలించి, గ్రామంలోని పరిస్థితులను తెలుసుకున్నారు. వారి వెంట శివరాం రెడ్డి ఏసిపి యాదాద్రి, సురేందర్ రెడ్డి యాదగిరిగుట్ట రూరల్ సిఐ, రమేష్ యాదగిరిగుట్ట టౌన్ సిఐ, స్థానిక ఎస్ఐలు ఉన్నారు.

# మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి రెండేళ్లు జైలు శిక్ష, జరిమానా

*అడ్డగూడూరు ప్రభాతవార్త:*

మహిళలతో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5వేలు జరిమానా విధిస్తూ రామన్నపేట కోర్టు జడ్జి తీర్పు వెలువరిచినట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు. మండలంలోని బొడు గూడెం గ్రామానికి చెందిన జాగా టి సైదులు అనే వ్యక్తి 2014 ఆగస్టు 26న అదే గ్రామానికి చెందిన బోనాల సైదమ్మ నిద్రిస్తుండగా ఆమె ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసు పర్యావరాలను మంగళవారం పరిశీలించిన రామన్నపేట కోర్టు న్యాయమూర్తి నిందితుడికి రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు రూ.5వేలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది.



## యాదాద్రి భువనగిరి వార్త

# ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హై స్కూల్‌లో మంగళవారం సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులని చెబుతూ పిల్లలందరూ మంచి క్రమశిక్షణ తోటి సత్ప్రవర్తన తోటి ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం రాంపూర్‌లో గల మోడల్ స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. నవంబర్ 15, 16, 17 తేదీల్లో తూప్రాన్‌లో జరిగే 33వ రాష్ట్ర స్థాయి కోకో పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ క్రీడలో పాల్గొనుటకు మోడల్ స్కూల్ విద్యార్థులు లంకల మానస్విని, మను, వరుణ్ అండర్ 14 విభాగంలో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు పల్లె రమేష్ రెడ్డిని, విద్యార్థులను మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎన్.మధుప్రకాష్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వ భారత్ గ్లోబల్ స్కూల్‌లో మంగళవారం సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా జాతీయ బాలల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయుడు కిరణ్ మాట్లాడుతూ.. పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులని చెబుతూ పిల్లలందరూ మంచి క్రమశిక్షణ తోటి సత్ప్రవర్త తోటి ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వామివారికి పంచామృతాభిషేకాలతో అభిషేకం

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 14 ప్రభాతవార్త*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో కార్తీక మాసం మొదటి మంగళవారం సందర్భంగా ఆలయంలోని ఆంజనేయస్వామి వారిని పూలదండలతో అలంకరించి పంచామృతాభిషేకం, గంధసింధూరం, నారీకేశము, ప్రసాద నివేదనములతో పూజా కార్య క్రమాలను ఆలయ కమిటి సభ్యులు, గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపి లక్ష్మణరావు, ఆలయ చైర్మన్ గండు సైదులు, శైలజ, అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, లక్ష్మికాంతారావు, లక్ష్మి, వెంకటేశ్వరరావు, గోవిందరెడ్డి, కిరణ్, రమేష్, ఉపేందర్, గోపాలకృష్ణ, శ్రీనివాసరెడ్డి, భక్తులు తదితరులు



## విద్యార్థులు భావి భారత నిర్మాతలు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలల్లో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని



ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండిఆర్, చైతన్య హైస్కూల్, శ్రీచైతన్య టెక్నో పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన ఫ్యాన్సీ డ్రస్, దేశ జాతీయ నాయకుల వేషధారణలతో విద్యార్థులు వచ్చి పాఠశాలల్లో అందరినీ అలరించారు. అలాగే పాఠశాలల్లో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్య క్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు భావి భారత నిర్మాతలని దేశం యొక్క భవిష్యత్ విద్యార్థుల నైపుణ్యం, సామర్థ్యాలపై ఆధారపడి ఉందన్నారు. చదువు తోపాటు అన్ని రంగాల్లో విద్యార్థులు రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య టెక్నో పాఠశాల ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు, చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ యల్లారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, సంధ్య, ఉమా మహేశ్వరి, నాగమహేశ్వరి, ప్రేమ్‌సాగర్, శరత్‌కుమార్, శ్రీనివాసాచారి, రఫీ, ఆనంద్, హుసేన్‌మియా, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా ఆకాశ దీపోత్సవములు

*మేళ్ళచెరువు నవంబర్ 14 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో, మండలంలోని అన్ని గ్రామాలలో, పరిశ్రమలలోని అన్ని కాలనీల్లో గల అన్ని దేవాలయాలలో మంగళవారం కార్తీక మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా తొలిరోజు ప్రతి దేవాలయంలో ఆకాశ దీపోత్సవములు కన్నుల పండువగా జరిగాయి. స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో, పంచముఖ ఆంజనేయస్వామి, దుర్గాదేవి, సాయిబాబా, సంతాన సోమేశ్వరస్వామి, శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో కార్తీక దీపోత్సవములు, అభిషేకములు, కుంకుమార్చనలు, రుద్రాభిషేకములు, లింగార్చనలు, బిల్వ అర్చనలు, సహస్రనామ అర్చనలు, పారాయణములు, హారతులు, గుడిసేవలు, అన్ని శివకేశవ ఆలయాల్లో భక్తి శ్రద్ధలతో అత్యంత వైభవంగా కార్తీక మాసోత్సవాలు జరిగాయి. గోమాత పూజ కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, గుజ్జుల



కొండారెడ్డి, వర్రా వెంకటరెడ్డి చంద్రకళ, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివ విష్ణువర్ధనశర్మ, శివ ధనుంజయశర్మ, భాను కిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, ప్రసాదాచార్యులు, మోహనకృష్ణమాచార్యులు, వెంకటప్రసాదాచార్యులు, వాసుదేవాచార్యులు, కొండారెడ్డి, నరసింహారెడ్డి, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆలయాల్లో కార్తీకమాస పూజలు

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త*



నేరేడుచర్ల పట్టణ, మండలంలోని ఆలయాలలో కార్తీకమాస ప్రారంభం రోజైన మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈనెల 14నుండి డిసెంబర్ 12 వరకు స్థానిక శివాలయంలో, విజయదుర్గ ఆలయంలో, మండలంలోని సోమప్ప దేవాలయంలో, శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు, రుద్రాభిషేకాలు ప్రతినిత్యం నిర్వహించడానికి, అంతేగాకుండా కార్తీక మాసంలో ఆలయాల్లో సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించడానికి ఆయాఆలయ కమిటిలు ఏరాపట్లు చేశారు. కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలతో పాటు మహిళలు వేకువజాముననే పుణ్య స్నానాలు చేసి గృహాలలో దీపాలు వెలిగించారు.

## అయ్యప్పస్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే శానంపూడి

*మేళ్ళచెరువు నవంబర్ 14 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఅయ్యప్పస్వామివారి ఆలయంలో వేంచేసియున్న అయ్యప్పస్వామివారిని మంగళవారం హుజూర్‌నగర్ నియోజకవర్గ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి దర్శించుకున్నారు. కార్తీక మాసోత్సవాల కార్య క్రమాలలో భాగంగా పంచామృతాభిషేకములు, ప్రత్యేక పూజలు, గోత్రనామాలతో దర్శించుకున్నారు. దీక్షలోఉన్న భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించి దీక్షలోఉన్న భక్తులకు అన్నం వడ్డించారు. వేద పండితులు ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యేను ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, వర్రా వెంకటరెడ్డి, బోగాల బాలవెంకటరెడ్డి, సాముల శంభిరెడ్డి, సంఘాని శ్రీనివాసరావుతోపాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప దీక్ష భక్తులు పాల్గొన్నారు.




## సిపిఎం పార్టీ నుండి బహిష్కరణ

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త*



సిపిఎం పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తూ పార్టీకి నష్టం చేస్తున్నందున సిపిఎం పార్టీ నుండి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రవినాయక్‌ను బహిష్కరణ చేస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి తెలిపారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత మహాసభ నుండి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా సొంత పనులు చేసుకుంటూ పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున రవినాయక్‌ను సిపిఎం పార్టీ నుండి బహిష్కరించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు, నెమ్మాది వెంకటేశ్వర్లు, కోటా గోపి, పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, వట్టెపు సైదులు, యాకూబ్, పోసనబోయిన హుస్సేన్, రాంబాబు, శీలం శ్రీను, వెంకటనారాయణ, ఎలక సోమయ్య, సైదులు, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 14 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్‌లోని పెరల్ ఇన్ఫినిటి ఇంటర్నేషనల్ పాఠశాలలో మంగళవారం చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలు నిర్వహించారు. అనంతరం పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసి ప్రకాశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌లు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని చాచా నెహ్రూ బోధనను విద్యార్థులకు తెలియజేస్తూ వారికి కర్తవ్య బోధన తెలియజేశారు. విద్యార్థులు చిన్నతనం నుండే క్రమశిక్షణ, సంస్కృతి సంప్రదాయాలు అలవర్చుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. అలాగే చదువుతోపాటు విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. క్రీడలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందిస్తూ వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మృతుడు సల్ల లచ్చిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బుసిరెడ్డి

*పెద్దవూర, నవంబర్ 14 ప్రభాతవార్త:*

పెద్దవూర మండలం, చలకుర్తి గ్రామ వాస్తవ్యులు సల్ల అంజిరెడ్డి గారి తండ్రి గారైన కీర్తిశేషులు సల్ల లచ్చిరెడ్డి ఆకస్మిక మరణం చెందారని తెలుసుకుని వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబాన్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపిపి యడవెల్లి దీలిప్‌రెడ్డి, నెల్లికలు సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, అనుముల కోటేష్, గజ్జల శివానందరెడ్డి, గజ్జల నాగార్జునరెడ్డి, ఇస్రం లింగస్వామి, యాదయ్య, మధు, గాలి నరందేర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలి

కొండమల్లేపల్లి 14 ప్రభాతవార్త

కార్తీకమాసాన్ని పురస్కరించుకొని దేవరకొండ డిపో నుంచి డీలక్స్ బస్సులను పంచరామ క్షేత్రాల దర్శనానికి ప్రత్యేక బస్సులను ప్రారంభిస్తున్నట్లు ప్రయాణీకులు సద్వినియోగం చేసుకోవాలని దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రేమ్‌కుమార్ అన్నారు. మంగళవారం కొండమల్లేపల్లి ఆర్టీసీ బస్టాండులో పంచరామ పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సులకు సంబంధించిన పోస్టర్లను ప్రయాణీకులకు అందిస్తూ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచరామాలు అమరలింగేశ్వరస్వామి (అమరావతి), శ్రీ సోమేశ్వర స్వామి(భీమవరం), క్షీరలింగేశ్వర స్వామి (పాలకొల్లు), భీమేశ్వరస్వామి(ద్రాక్షరామం), భీమలింగేశ్వర స్వామి (సామర్లకోట), దక్కన్ పంచశైవ క్షేత్రాలు రాజరాజేశ్వర స్వామి(వేములవాడ), ముక్తేశ్వర, కాళేశ్వర స్వామి(కాళేశ్వరం), రామలింగేశ్వర స్వామి(రామప్పగుడి), రుద్రేశ్వర స్వామి(వేయి స్తంభాల గుడి), సోమనాథ స్వామి(పాలకుర్తి), దీంతో పాటు 26వ తేదిన కార్తీక పౌర్ణమికి అరుణాచల గిరి దర్శనం కూడా ప్రత్యేక బస్సు ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1200 బస్సు చార్జీలు అని కార్తీక మాసం నందు ప్రతి ఆదివారం రాత్రి 8 గంటలకు దేవరకొండ బస్టాండ్ నుండి బస్సు బయలుదేరుతుందని దైవ దర్శనానికి వెళ్లే వారు ముందుగా బుక్ చేసుకోవాలన్నారు. దీంతో పాటు అయ్యప్ప మాల వేసుకున్న భక్తులకు శబరిమలకు వెళ్లటకు కూడా ప్రత్యేక బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.






## నేడు విద్యుత్‌కు అంతరాయం

శాలిగౌరారం 14 ప్రభాతవార్త

శాలిగౌరారంలోని 132 33 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు శాలిగౌరారం ఏఈ శ్రీధర్ తెలిపారు. మండలంలోని 132 33 సబ్ స్టేషన్‌లో మర్మత్తులు చేస్తున్న దృష్ట్యా శాలిగౌరారం, ఆకారం, బైరవుని తండా, వంగమర్తి, వల్లాలలోని 33 11 కె.వి సబ్‌స్టేషన్లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున మండల వ్యాప్తంగా కరెంట్ ఉండదన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయానికి వినియోగదారులంతా సహకరించాలని ఆయన కోరారు.

## గుంజపడుగు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

మంథని రూరల్ - ప్రభాతవార్త



బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని గుంజపడుగు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం ఘనంగా బాలలదినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్వయం పాలనా దినోత్సవాన్ని పాటించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాబోధన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని ఉపాధ్యాయులే భావి సమాజస్థాపనకు నిర్మాతలు అని భవిష్యత్తులో ఉపాధ్యాయ వృత్తినే ఎంచుకుంటామని తెలిపారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ నిష్కల్మమైన స్నేహపరిమళాలు వెదజల్లే బాల్యం చాలా విలువైనదని అన్ని రకాల నైపుణ్యాలు నేర్చుకోవటంతో పాటు ఆట పాటలతో బాల్యాన్ని ఆనందంగా గడపాలని బాల్యం తిరిగి రాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జీ ప్రధానోపాధ్యాయులు శివలీల, ఉపాధ్యాయులు కర్రు సురేష్, పోచయ్య,సంగీత, స్వామి, అపర్ణ, వామన మూర్తి, మాదురి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

మంథని - ప్రభాతవార్త

బారతదేశ తొలి ప్రధాని దివంగత జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను మంగళవారం మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంథని పట్టణంలోని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారె నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నెహ్రూ చూపిన మార్గంలో అందరు నడుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండ శంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ డివిజన్ కాంగ్రెస్ మీడియా ఇంఛార్జీ ఇనుముల సతీష్,కౌన్సిలర్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, అక్కపాక నది, పర్వవేన మోహన్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## మల్యాల ఆల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:



భారత ప్రథమ ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం స్థానిక మల్యాల ఎక్స్ రోడ్ లో గల ఆల్ఫోర్స్ ఎన్ఎవి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి చాచా నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి అనంతరం మాట్లాడుతూ.... ప్రపంచంలో భారతదేశం యొక్క కీర్తి పతాకాన్ని నలుమూలల చాటి చెప్పిన నెహ్రూ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని అన్నారు. చిల్డ్రన్ డే సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు అందరూ వివిధ రకాల దుస్తులను ధరించి పాఠశాలకు హాజరై ఉపాధ్యాయుల యొక్క పాత్రలు ధరించి విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించారు. ఉత్తమంగా బోధించినటువంటి విద్యార్థులకు, ఉపాధ్యాయులు మార్కులను కేటాయించి వారికి తగిన బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## సాయి శ్రీనివాస విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రంలోని సాయి శ్రీనివాస విద్యాలయంలో మంగళవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలల ఆవర ణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలలో పలువురు విద్యార్థులు తాము రూపొందించిన ట్రాఫిక్ రూల్స్, బ్లడ్ డొనేషన్, సేవ్ నేచర్, సేవ్ వాటర్ తదితర అంశాలపై ప్రాజెక్టు వర్క్‌లపై ప్రదర్శన నిర్వహించారు. అంతేకాకుండా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ విశ్వనాల భయానంద్ తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాల పరిశీలన

కొండమల్లేపల్లి 14 ప్రభాతవార్త



పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలని ఎంపిడిఓ బాలరాజిరెడ్డి సూచించారు. మంగళవారం మండలంలోని చింతకుంట్ల, గన్యా నాయక్ తండా, ఆంబోతు తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న ఐదు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తాగునీరు, ర్యాంపు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర వసతులు కల్పించాలని పంచాయతీ కార్యదర్శులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు చాలా ప్రాముఖ్యమైందని ప్రతి ఒక్కరు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయనతో పాటు ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అధికారులు

కొండమల్లేపల్లి 14 ప్రభాతవార్త



వరి ధాన్యం కొనుగోళ్ళు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా సివిల్ సప్లయి మేనేజర్ నాగేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని చిన్న అడిశర్లపల్లి సమీపంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి కొనుగోలు వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఏలాంటి ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. రైతు ధాన్యం తేమ శాతం 18 వచ్చిన వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 1.80 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రూ.240 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశామని అన్నారు. రైతు నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. వారి వెంట పౌర సరఫరాల డిప్యూటీ హన్మంత్, శ్రీనివాస్‌గౌడ్, సిఈఓ తిరుపతిరెడ్డి, పాపిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# సెయింట్ మధర్ థెరిస్సా పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



చొప్పదండి ప్రభాతవార్త: మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మధర్ థెరిస్సా పాఠశాలలో నెహ్రూ జన్మదినం సందర్భంగా బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వ్యక్తిగతంగా తయారు చేసిన పలు ప్రయోగాలను ప్రదర్శించి పలువురి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్‌కుమార్ మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూకు చిన్న పిల్లలంటే చాలా ప్రితి అని అయన జన్మదినం సందర్భంగా ప్రభుత్వం బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తుందని నేటి బాలలే రేపటి పౌరులు అని వీరందరూ ఉపాధ్యా యులు సూచించిన మార్గాన్ని ఎంచుకుని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కాంక్షిం చారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పేరును నిలుపాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థి దశలోనే జీవిత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బందిపాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# విద్యార్థులు ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలి

**-నరేంద్ర విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం**

**-బాల అద్యాపకులుగా తరగతి గదుల్లో బోధన**



గంగాధర,ప్రభాతవార్త. ప్రతి విద్యార్థి క్లాసురూంలో బోధిస్తున్నప్పుడు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకున్నప్పుడే తద్వారా విద్య అలవడుతుందని నరేంద్ర విద్యాలయం యాజ మాన్యం గంగాధర రాజేశం,గుజ్జుల గోపాల్‌రెడ్డి అన్నారు. బాలల దినోత్సవం పురస్కరిం చుకొని పాఠశాల విద్యార్థులు బాల ఉపాధ్యా యులు క్లాస్‌రూంలో బోధన చేశారు. జవాహార్‌లాల్‌నెహ్రూకు చిన్నపల్లలన్న చాల ఇష్టం కనుక 14నవంబర్‌ను బాలల దినోత్సవంగా జరుపు తారన్నారు. క్లాస్ రూంలో ఉపాధ్యా యులు పాఠ్యాంశాలు బోధిస్తున్నపుడు శ్రద్దగా వింటూ డౌట్స్ నివృతి చేసుకోవడానికి ప్రశ్నిం చాలని అన్నారు. గొప్పనాయకులను ఆద ర్శంగా తీసుకో వాలని సూచించారు.ప్రతి విద్యార్థి మంచి విద్యను అభ్యసించి ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఆద్యాపకులు టి. అరుణ్, కరుణాకర్, ఆర్. తిరుపతి,వై తిరుపతి, సిహెచ్.పవన్, జి.సు నీత, జి.రీనా, నాగజ్యోతి, మణి తిరుపతి, ఇ. రేణుక, పి. రేణుక, జయశీల, లావణ్య, శిరీషా, ప్రతిభ, తదితరులు పాల్గొన్నారు.

# వీణాధరిలో బాలల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని వీణాధరి ఉన్నత పాఠశాలలో మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రను పోషించి తమ తోటి విద్యార్థులకు పాఠాలను బోధించి తమ ప్రతిభను ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.తదనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ బాలల దినోత్సవ ప్రాముఖ్యతను, బాలల హక్కులను గురించి వివరించారు.విద్యార్థులను ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయునితోపాటు ఉపాధ్యాయులు ఆంజనేయులు, మల్లేశం, చంద్రశేఖర్,మహేందర్, మధుసుదన్, శైలజ, సత్యనారాయణరెడ్డి, సీమాతబస్సు, సరిత, కవిత, దీపిక, సాహితి, అనూష, లావణ్య, సుప్రియ, సువర్ణ, సౌమ్య, తేజ, లక్ష్మిమాల, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడిగా పెరుమాండ్ల రవీందర్

చొప్పదండి ప్రభాతవార్త:

కాంగ్రెస్‌పార్టీ కిసాన్ సెల్ చొప్పదండి మండల అధ్యక్షుడుగా దేశాయిపేట గ్రామానికి చెందిన పెరుమాండ్ల రవీందర్ ను, కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కాట్నపల్లి గ్రామానికి చెందిన చుప్ప శ్రీనివాస్‌లను నియమించినట్లు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం తెలిపారు. ఈ సందర్భంగా తమ నియామకానికి సహకరించిన చొప్పదండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యంకు, జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డికి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# కాస్టోబాల్ గేమ్ మెంబర్‌కు ఘనంగా సన్మానం

గంగాధర,ప్రభాతవార్త.



ఇండియా తరుపున కాస్టోబాల్ గేమ్ ఆట ఆడి దాయిలాండ్ ,శ్రీలంకలపై గెలిచి ట్రినేషన్ ఇంటర్‌నేషనల్ చాంపియన్‌షప్ కైవసం చేసుకున్న వివేకనందా పూర్వ విద్యార్థి ఎడవెల్లి అనిల్‌కుమార్‌ను లయన్సుక్లబ్, వివేకానందా విద్యాలయం యాజమాన్యం సంయుక్తంగా మంగళవారం ఘనంగా సన్మానించారు.గ్రామీణప్రాంతం నుండి ఇంటర్‌నేషనల్‌లో చాంపియన్‌షప్ కైవసం చేసుకోవడం గర్వంగా ఉందని లయన్సు క్లబ్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వివేకానందా కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి,డైరెక్టర్ అనంతరెడ్డి,నర్సింగారావు,లయన్సుక్లబ్ సభ్యులు ఆళ్ళ విజేందర్‌రెడ్డి,ఇప్పలపెల్లి శంకరయ్య,ఉడుత శ్రీనివాస్,పోలు సమ్మయ్య, వేముల మల్లేశం,రావుల సతీష్,గండేవేణి రాజు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసిన గోవులకొండ శ్రీనివాస్

చొప్పదండి ప్రభాతవార్త:



కరీంనగర్ చల్మెడ ఆసుపత్రిలో చొప్పదండి స్థానికులకు సర్జరినిమిత్తం అత్యవసర సమయంలో రక్తదానం అవసరం కాగా పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గోవులకొండ శ్రీనివాస్ తన బి పాజిటివ్ రక్తాన్ని 8వ సారిగా రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడారు. అనంతరం బొమ్మకల్ గ్రామానికి చెందిన అంబుల సతీష్ అనే వ్యక్తి ఏ బి నెగిటివ్ రక్తాన్ని ఇచ్చి విలువైన ప్రాణాలను కాపాడారు. ఎంతో అరుదైన ఎబి బ్లడ్‌గ్రూప్ రక్తదానం చేసిన మహేష్‌ను, శ్రీనివాస్ బ్లడ్ డోనేషన్ మోటివేటర్ సోషల్ ఆక్టివిస్ట్, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి వైస్ ప్రెసిడెంట్ లయన్ గొల్ల నరేష్ అభినందించి ప్రతి ఒక యువకుడు మూడ నెలలకు స్వచ్ఛందంగా ముందుకి వచ్చి రక్తదానం చేసి విలువైన ప్రాణాలను కాపాడాలని కోరారు.

# అగ్నిప్రమాదంపై పోలీసులకు ఫిర్యాదు చేశాం

**- నివేదిక ఆదారంగా చర్యలు తీసుకుంటాం**

**- రాజకీయ ఆరోపణలే కుట్రలు లేవు**

**- సెస్ చైర్మన్ చిక్కాల రామరావు**

సిరిసిల్ల బ్యూరో, నవంబర్ 14, ప్రభాతవార్త ః సెస్ సంస్థలో జరిగిన అగ్ని ప్రమాదం సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సెస్ చైర్మన్ చిక్కాల రామరావు వెల్లడించారు. మంగళవారం సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ రోజున అగ్నిప్రమాదం జరగడంపై బాదపడు తున్నామని తెలిపారు. టపాసులు కాల్చేసమయంలో అగ్ని ప్రమాదం జరిగిందని అనుకుంటున్నామని తెలిపారు. ఈ ప్రమాదంలో కాలి పోయిన రికార్డులన్ని హర్డ్‌డిస్క్‌లో ఉన్నాయని దీనిని కాంగ్రెస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. సెస్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ఎలాంటి కుట్రలు లేవని స్పష్టం చేశారు. తాను అవినీతికి పాల్పడుతున్నట్లు ఆరోపణలు చేస్తున్నారని తాము అవినీతికి పాల్పడితే తనతో పాటు పాలకవర్గ సభ్యులను ప్రజలు ఓట్లు వేసి ఎందుకు గెలిపిస్తారని ప్రశ్నించారు. తనపై ఆరోపణలకు ఎలాంటి విచారణకైనా సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ల్యాండ్, స్యాండ్ మాపియా అంటు విమర్శలు చేస్తున్నారని తాను ఒక గుంట భూమి ఎక్కడైనా ఆక్రమించినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని ప్రకటించారు. అగ్ని ప్రమాద సంఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరుపుతున్నారని నివేదిక వచ్చిన తరువాత ఎవరిదైనా ప్రమేయం ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో సెస్ ఎండి సూర్యచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.



# జమ్మికుంట పిఏసిఎస్‌లో ఘనంగా సహకార వారోత్సవాలు



జమ్మికుంట, ప్రభాత వార్త: జమ్మికుంట పిఏసిఎస్ పరిధిలోని రైతులకు జమ్మికుంట పిఏసిఎస్ మెరుగైన సేవలు అందిస్తుందని జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ అన్నారు. జమ్మికుంట పిఏసిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సహకార వారోత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. ప్రాథమిక సహకార సంఘం 70వ వార్షికోత్సవం సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ జమ్మికుంట ప్రాథమిక సహకార సంఘం సొసైటి పరిధిలో జమ్మికుంట పట్టణం మోత్కులగూడెం మాచనపల్లి, జగ్గయ్యపల్లి, ఎడ్లపల్లి, ఆబాది జమ్మికుంట, పెద్దంపల్లి, రంగమ్మపల్లి, కేశపురం గ్రామాలు విలీనమై ఒక సొసైటిగా ఏర్పడ్డాయని అన్నారు. వైస్ చైర్మన్ మామిడి తిరుపతి రెడ్డి, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, సిఈవో ఓజ్జ రవీందర్, సొసైటి సిబ్బంది తిరుపతి, దేవేందర్, సొసైటి డైరెక్టర్లు మిరుపాల తిరుపతి రావు, రాజయ్య, తిరుపతి, లింగారావు, శ్రీలత, పింగిళి సత్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్థిరమైన ప్రభుత్వం, బలమైన నాయకునితోటే అభివృద్ధి





మొదటి పేజీ తరువాయి

24 గంటల కరెంటు ఇస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్ కావాలంటే టిఆర్ఎస్ పార్టీ కార్ గుర్తుకేఓటు వేసి చిరుమర్తి లింగయ్యను గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేయాలని అన్నారు. 24 గంటల కరెటు ఇవ్వనందుక, సాగునీరు, ఇంటింటికి త్రాగునీరు ఇవ్వనందుక, ఆసరా పింఛన్లు ఇవ్వనందుకా, రైతుబంధు, రైతుభీమా పథకాలు అమలు చేయనందుకా ఎందుకు ఓటేయాలని అడిగారు. మళ్లి బిఆర్ఎస్‌ప్రభుత్వం వస్తే మహిళలకు సౌభాగ్య లక్ష్మి, పేదలకు రూ.400లకే గ్యాస్ సిలిండర్, రూ.16వేల వరకు రైతుబంధు పథకం, ప్రతి కుటుంబానికి కెసిఆర్ భీమా తదితర నూతన పథకాల కోసం టిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ సందర్భంగా నియోజకవర్గానికి వచ్చిన అభివృద్ధి పనులను వివరించారు. చిట్యాల పట్టణానికి పాలిటెక్నిక్ కాలేజీ ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశం కోసం వెలిమినేడు వద్ద ఇండస్ట్రియల్ పార్క్ కావాలన్నా, చిట్యాల పట్టణంలో జాతీయ రహదారిపై ఫ్లైఓవర్ బ్రిడ్జి, బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు పూర్తి కావాలంటే,ధర్మరెడ్డిపల్లి, పిల్లాయిపల్లి కాలువలు పనులను పూర్తి కావాలన్నా మరొక్కసారి కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కరోనా మహమ్మారి వలన నియోజకవర్గంలో సాగునీరు పనులు కొద్దిగా వెనుకబడ్డాయని వచ్చే తొమ్మిది నెలల్లో కాలువలు ప్రాజెక్టులు పూర్తి చేసి సాగు నిర్వహిస్తామని తెలిపారు. చిన్న చిన్న సమస్యలు ఉంటాయి సముదాయించుకోవాలి సమస్యలు పరిష్కరించుకుందాం అని అన్నారు. కాంగ్రెస్ బిజెపి నాయకులు డబ్బు సంచులతో వస్తారు మోసపోవద్దని ప్రజలు కోరారు. ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గంలో తనను ఓడ కొట్టడం కోసం అరాచక శక్తులన్నీ ఒకటయ్యాయని అన్నారు. తాను అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గం ప్రశాంతంగా ఉంచానని ప్రజలు తెలుసునని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డిల సహకారంతో నియోజకవర్గానికి వేల కోట్ల రూపాయలు తీసుకువచ్చి అభివృద్ధి చేశానని తెలిపారు. ఈకార్యక్రమంలో నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, బోనగిరి జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, గుత్తా అమిత్‌రెడ్డి, తెలంగాణ ఉద్యమ నాయకుడు చెరుకుసుధాకర్‌గౌడ్, మార్కెట్ కమిటిచైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్ తదితరులు ఉన్నారు.



# ఓటే బ్రహ్మాస్త్రం... భవిష్యత్‌కు దిశా నిర్ధేశం

## ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేద్దాం

## ఆదర్శ ఓటింగ్ కొరకై స్వీప్ ఆధ్వర్యంలో ర్యాలీ




**మునుగోడు నవంబర్ 14 ప్రభాతవార్త :** సిస్టమాటిక్ ఓటర్స్ ఎడు ్యకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ ప్రోగ్రాం (ఎస్‌విఈఈపి) ఆధ్వర్యంలో మంగళవారం ఓటరు అవగాహన కార్యక్రమాన్ని ఎంపిడివో ఆర్.భాస్కర్ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఓటే బ్రహ్మ ్రస్త్రం అని భవిష్యత్ తరాలకు దిశా నిర్ధేశంగా ఓటరు ఉండాలని జడ్‌పి సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి, డీఆర్డీవో కాలందిని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాటా ్లడుతూ డబ్బు, మద్యం, ఎటువంటి బెదిరింపులకు ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. నాలుగు రోజులు పంచే తిండి తాగుడు పైసలు చూడకూడదని, ఐదేళ్లలో పంచే విద ్య, వైద్యం, వసతులు గురించి ఆలోచన చేయాలన్నారు. ఓటు విలువ తెలుసుకొని నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిరి ్మంచాలని ఓటర్లను కోరారు. ఎవరైనా ప్రలోభాలకు పాల ్పడితే సి విజిల్ యాప్ ద్వారా తెలియజేయాలన్నారు. అలాగే కేంద్ర స్థాయి, పోలింగ్ కేంద్రంలోని సౌకర్యాలు, ఓటర్ హెల్ప్‌లైన్ 1950 గురించి అధికారులకు అవగాహన కల్పించారు. తదనంతరం ఎన్నికల నేపథ్యంలో ఆదర్శ ఓటింగ్ కొరకై స్వీట్ ఆధ్వర ్యంలో జిల్లా పరిషత్ పాఠశాల నుండి పోలీస్‌స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నరేందర్, డిపిఎం అరుణ్‌కుమార్, పోలీస్ ఇన్‌స్పెక్టర్ డాక్టర్ మహమ్మద్, సిడిపివో కవిత, ఏపిఎం శ్రీదేవి, పంచాయితీ కార్యదర్శి మురళీమోహన్, ఏపివో శీనయ్య, వివిధ గ్రామాల కార్యదర్శులు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్ ్టంట్, అంగన్వాడి టీచర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వివోఏలు, మహిళ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధిని చూసి గాదరి కిషోర్ కుమార్‌ను గెలిపించండి

## ఎమ్మెల్యే సతీమణి గాదరి కమల



**మోత్కూర్ ప్రభాతవార్త :** తుంగతుర్తి నియోజకవర్గంలో ఈ పదేళ్లలో జరిగిన అభివృద్ధిని చూసి భారస అభ్యర్థి గాదరి కిషోర్ కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన సతీమణి గాదరి కమల అన్నారు. మంగళవారం మోత్కూరులో భారాస మహిళా నాయకురాల్లతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమల మాట్లాడుతూ.. ఒకనాడు కరువు కాటకాలతో, కక్షలు కార్పన్యాలతో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన ఘనత గాదరి కిషోర్ కుమార్‌దే అని ఆమె తెలిపారు. ఎస్సా రెస్సీ కాలువ ద్వారా గోదావరి నది జలాలను తీసుకొచ్చి తుంగతుర్తి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో లక్ష ఎకరాలు సాగులోకి తెచ్చి, కరువును పార దోలిన ఘనత భారస ప్రభుత్వాన్ని దేనని వివరించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి చేస్తున్న అభివృద్ధి మరింత జరగాలంటే ఈ నియోజకవర్గంలోని అసంపూర్తిగా ఉన్న పనులన్నీ పూర్తి కావాలంటే గాదరి కిషోర్ కుమార్‌ను అధిక మెజారిటీతో గెలిపించి, హ్యాట్రిక్ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి ఓటను అభ్యర్థించారు. ఆమె వెంట పుర అధ్యక్షురాలు తీపిరెడ్డి సావిత్రి, పుర ఉపాధ్యక్షుడు బి.వెంకటయ్య, ఎంపీపీ రచ్చ కల్పన, జెడ్పిటిసి సభ్యురాలు గోరుపల్లి శారద, కౌన్సిలర్లు గుర్రం కవిత, లేకంల సుజాత, పురుగుల వెంకన్న, దెబ్బెట్టి విజయ, భారాసా మండల మహిళ అధ్యక్షురాలు మల్లం అనిత, రైబాస జిల్లా సభ్యులు దబ్బేటి శైలజ, జంగా శ్రీనివాస్, కట్ట ఇందిరా జ్యోతి, కమల, పుర కో ఆప్షన్ సభ్యులు ఆబ్దుల్ నబీ, గనగాని నరసింమ, షాహినాబ్ సుల్తానా, బారాస మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీ కార్యాచరణతో కెల్లా వీధులు నిర్వహించాలి

## కలెక్టర్ మనుమంతు కే.జెండగే




**భువనగిరి ప్రభాతవార్త :** పకడ్బందీ కార్యాచరణతో ఎన్నికల విధులు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే.జెండగే నోడల్ అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన కాన్ఫరెన్స్ హాలు లో వివిధ విభాగాలకు చెందిన ఎన్నికల నోడల్ అధికారులతో ఎన్నికల పను లను సమీక్షిస్తూ, ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో పాటు అత్య వసర విభాగలకు చెందిన వారికి 12-డి ఫామ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాట్లు చేయాలని, ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా పోలింగ్ కేంద్రాలను వెళ్లవలసిన స్టేషనరీ, ఎన్నికల సామాగ్రి, ఓటింగ్ కంపార్ట్మెంట్స్ క్రమ పద్ధతిలో పంపేం దుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజు కోస కావలసిన కండిషన్‌లో ఉన్న బస్సు లు, వాహనాలు, సిబ్బందితో సహా రిటర్నింగ్ అధికారులు, సెక్టార్ ఆఫీసర్లు, ఆర్టిటిసి, ఆర్‌టిఏ అధికారుల సమన్వయంతో పూర్తి చేసుకోవాలని, దూరం దగ్గర రూట్ల ప్రకారం ఏర్పాటు చేసుకోవాలని, డీజిల్ సమకూర్చాలని, వాటికి జిపిఎస్ సిస్టమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ కేంద్రాలలో మరొకసారి అన్ని వసతులను తిరిగి పరిశీలించుకోవాలని, ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని, పోలింగ్ రోజు త్రాగునీరు, కుర్చీలు, టెంట్లు, బ్యారికేండింగ్ తప్పనిసరి ఉండాలని తెలిపారు. ఓటు వేసేందుకు వచ్చే దివ్యాంగులకు స్వచ్ఛంద సహాయకులను, వీల్ చైర్లు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. ఓటు విలువ తెలియజేస్తూ ఓటరు చైతన్యంపై స్వీప్ ప్రచార కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలని సూచించారు. మహిళలు, దివ్యాంగులు, యువత కోసం మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. ఓటరు స్లిప్స్ పంపిణీ కోసం సెక్టార్ ఆఫీసర్స్, అసిస్టెంట్ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారులు, బూత్ లెవల్ అధికారుల సమన్వయంతో వంద శాతం ఓటర్లు స్లిప్స్ సకాలంలో పంపిణీ చేయాలని, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలుకు టీము లు పూర్తి అప్రమత్తతో విధులు నిర్వహించాలని, మీడియాలో అభ్యం తకర వార్తలను పరిశీలించాలని, ఫేస్ బుక్, ట్విట్టర్, యుట్యూబ్, సోషల్ మీడి యాపై పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అధికారులు తమకు నిర్దేశించిన ఎన్నికల పనులను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తూ ప్రశాంతంగా, పారదర్శ కంగా ఎన్నికల నిర్వహణకు తోడ్పడాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, సిబ్బంది పాల్గొన్నారు.